ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

పాత్రికేయులు కావలెను
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న
ప్రజా రిపబ్లిక్
తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు , జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి పాత్రికేయులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి
9948814188 9985876888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts

సంపుటి - 03 సంచిక -125 పేజీలు - 8 వెల - 03/- శనివారం 22 ఆగస్టు 2026

# దిగ్గజ నటి షావుకారు జానకి కన్నుమూత

**చెన్నై కావేరీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస**

**వృద్ధాప్య సంబంధిత అనారోగ్యంతో ఆసుపత్రిలో చేరిన దిగ్గజ నటి**

**1950లో 'షావుకారు' చిత్రంతో సినీ అరంగేట్రం**

**2022లో పద్మశ్రీ పురస్కారం**

**చెన్నైఆగస్టు 21 ( రిపబ్లిక్ న్యూస్ )**
తెలుగు, తమిళ సినీ పరిశ్రమల్లో తనదైన ముద్ర వేసిన దిగ్గజ నటి షావుకారు జానకి (94) కన్నుమూశారు. వృద్ధాప్య సమస్యలతో ఇటీవలే ఆమె చెన్నైలోని కావేరీ ఆసుపత్రిలో చేరారు. అక్కడే చికిత్స పొందుతూ శుక్రవారం మధ్యాహ్నం

మిగతా 2లో.



# దేశంలో పెరుగుతున్న స్వైన్ ఫ్లూ..

**జాతీయ స్థాయి సన్నద్ధత, నివారణ చర్యలపై నడ్డా సమీక్ష**

**నిరంతర నిఘా, వ్యాధి వ్యాప్తి నిరోధక చర్యలను సమీక్షించిన నడ్డా**

**వ్యాధి లక్షణాలున్నవారిని ముందస్తుగా గుర్తించడం కీలకమన్న కేంద్ర మంత్రి**

**ఢిల్లీ ఆగస్టు 21 ( రిపబ్లిక్ న్యూస్ )**
దేశంలో స్వైన్ ఫ్లూ కేసులు నమోదవుతున్న నేపథ్యంలో, జాతీయ స్థాయి సన్నద్ధత, నివారణ చర్యలపై కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జేపీ నడ్డా ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. దేశవ్యాప్తంగా నిరంతర నిఘా, వ్యాధి వ్యాప్తి నిరోధక చర్యలు పటిష్ఠంగా ఉండాలని ఆయన అధికారులను ఆదేశించారు.

మిగతా 2లో.




# రాహుల్ మెరుపు ధర్నా

**పెల్లెట్ గన్ బాధితుడితో పోలీస్ స్టేషన్‌కు రాహుల్ గాంధీ**

**ఎఫ్ఐఆర్ కోసం సీనియర్ పోలీస్ అధికారి కార్యాలయం ముందు ధర్నా**

**జులై 20 నిరసనల్లో పెల్లెట్లు తగిలాయని యువకుడి ఆరోపణ**

**పెల్లెట్ గన్స్ వాడలేదని ఢిల్లీ పోలీసుల వాదన**



**ఢిల్లీ ఆగస్టు 21 ( రిపబ్లిక్ న్యూస్ )**
పెల్లెట్ గన్ గాయాల వ్యవహారంలో ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ ఎంపీ, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ శుక్రవారం ఢిల్లీలో ఆందోళనకు దిగారు. జులై 20న జరిగిన జెన్-జీ విద్యార్థుల నిరసనల్లో పెల్లెట్ గన్ గాయాలయ్యాయని ఆరోపిస్తున్న సాహిల్ లోచాబ్‌ను

మిగతా 2లో.

# తెలంగాణ కాంగ్రెస్ లో రాజకీయ రచ్చ



**కూతురు వ్యాఖ్యలతో సురేఖ రాజీనామాకు ఎమ్మెల్యేల డిమాండ్**

**గుర్తింపు కోసమే సుష్మిత తాపత్రయమా?**

**నల్లగొండలో మంత్రి పదవి కోసం రాజగోపాల్‌రెడ్డి పట్టు..**

**ఉమ్మడి ఆదిలాబాద్‌లో బాహాబాహీ..**

**పీసీసీ పట్టించుకోవడం లేదని కార్యకర్తల ఆవేదన ..**

**హైదరాబాద్ ఆగస్టు 21 ( రిపబ్లిక్ న్యూస్ )**
తెలంగాణ కాంగ్రెస్‌లో అంతర్గత విబేధాలు మరోసారి రచ్చకెక్కాయి. రాష్ట్రవ్యాప్తంగా ఎలా ఎన్నా వరంగల్, నల్లగొండ, మహబూబ్‌నగర్ జిల్లాలో ఎమ్మెల్యేలు, సీనియర్ నేతలు, నాయకులు బహిరంగ విమర్శలు చేసుకుంటున్నారు. ఒకవైపు మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి వ్యవహారం నడుస్తుండగానే మరోవైపు కొండా సురేఖ్ కూతురు సుష్మిత ముఖ్యమంత్రి

మిగతా 2లో.







# వివేకా హత్య కేసులో ఈడీ తనిఖీలు..

**వివేకా హత్య కేసులో మనీలాండరింగ్ కోణంలో విచారణ**

**హైదరాబాద్, పులివెందులలోని నివాసాలు, కార్యాలయాల్లో సోదాలు**

**ఇతర నిందితుల ఇళ్లలోనూ కొనసాగుతున్న తనిఖీలు**

**హైదరాబాద్ ఆగస్టు 21 ( రిపబ్లిక్ న్యూస్ )**
మాజీ మంత్రి వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసు దర్యాప్తులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న వైసీపీ కడప ఎంపీ వైఎస్ అవినాశ్ రెడ్డికి ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) షాక్ ఇచ్చింది. వివేకా హత్య కేసు విచారణలో భాగంగా అధికారులు ఆయన నివాసాలు, కార్యాలయాల్లో ఏకకాలంలో సోదాలు నిర్వహిస్తున్నారు.ఈ కేసులో మనీలాండరింగ్ జరిగిందన్న ఆరోపణల నేపథ్యంలో ఈడీ రంగంలోకి దిగింది.

మిగతా 2లో.

# సాదిక్ ఖాన్ దొరికాడు!

**ఏఈ కుటుంబాన్ని ఆత్మహత్యకు ప్రేరేపించిన షూటింగ్ కోచ్**

**భర్తను విషమిచ్చి చంపాడని భార్య సూసైడ్ నోట్**

**ప్రైవేట్ ఫొటోలతో బ్లాక్‌మెయిల్, ఆస్తుల కోసం వేధింపులు**

**కాకినాడ ఆగస్టు 21 ( రిపబ్లిక్ న్యూస్ )**
రాష్ట్రవ్యాప్తంగా పెను సంచలనం సృష్టించిన కాకినాడ ఏఈ నూకరాజు కుటుంబం ఆత్మహత్య కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న రైఫిల్ షూటింగ్ కోచ్ షేక్ సాదిక్ ఖాన్‌ను కాకినాడ జిల్లా పోలీసులు ఢిల్లీలో అదుపులోకి తీసుకున్నారు.

మిగతా 2లో.



# నేడు కేరళకు పవన్ కళ్యాణ్

## ఆయుర్వేద థెరఫీ చేయించుకోన్న డిప్యూటి సిఎం

**అమరావతి,ఆగస్టు 21 ( రిపబ్లిక్ న్యూస్ )**
జనసేన అధినేత, ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్.. శనివారం కేరళకు వెళ్లనున్నారు. ఇటీవల ముంబైలో కుడి భుజానికి రొటేటర్ కఫ్ గాయానికి శస్త్రచికిత్స చేయించుకున్న ఆయన.. వైద్యుల సూచన మేరకు తదుపరి చికిత్సలో భాగంగా కేరళలో ప్రత్యేక

మిగతా 2లో.



# తెలంగాణ ఆరోగ్య మోడల్ భేష్..

**తెలంగాణ వైద్య సేవలను కొనియాడిన పార్లమెంటరీ కమిటీ**

**ఆరోగ్యశ్రీ, టీ-డయాగ్నోస్టిక్స్ పనితీరుపై ప్రశంసలు**

**రాష్ట్రంలో క్యాన్సర్ వైద్య సేవలపై ప్రత్యేక సంతృప్తి**

**టిమ్స్, బీబీనగర్ ఎయిమ్స్ పనుల పురోగతిపై ఆరా**

**ప్రభుత్వ సీఎస్, వైద్యాధికారులతో కమిటీ సభ్యుల భేటీ**



**హైదరాబాద్ ఆగస్టు 21 ( రిపబ్లిక్ న్యూస్ )**
తెలంగాణ ప్రభుత్వం ప్రజారోగ్య రంగంలో అమలు చేస్తున్న విధానాలు, పేదలకు అందిస్తున్న వైద్య సేవలు అభినందనీయమని పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ కొనియాడింది. ముఖ్యంగా ఆరోగ్యశ్రీ, టి-డయాగ్నోస్టిక్స్, పాలియేటివ్ కేర్ వంటి పథకాల పనితీరుపై కమిటీ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. నిరుపేదలకు కార్పొరేట్ స్థాయి వైద్యాన్ని చేరువ చేస్తున్న తీరును ప్రశంసించారు. వివిధ రాష్ట్రాల్లో ప్రజారోగ్య వ్యవస్థలు, మౌలిక వసతులను క్షేత్రస్థాయిలో అధ్యయనం చేస్తున్న ఆరోగ్యం, కుటుంబ సంక్షేమ పార్లమెంటరీ కమిటీ గురువారం హైదరాబాద్‌లో పర్యటించింది. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, వైద్యారోగ్య శాఖ ఉన్నతాధికారులు, జాతీయ పరిశోధనా సంస్థల శాస్త్రవేత్తలు, ప్రైవేటు ఆసుపత్రుల యాజమాన్యాలతో సమావేశమైంది.

మిగతా 2లో.




# డిగ్రీ ఉంది కానీ ఉద్యోగానికి పనికిరారు

2లో.

**: నీతి ఆయోగ్ సంచలన నివేదిక**

**పట్టభద్రులు పెరుగుతున్నా ఉద్యోగాలకు సరిపోవడం లేదు**

**అర్హతకు తగ్గ ఉద్యోగం పొందుతున్నది కేవలం 8.25 శాతం మందే**

**కళాశాల విద్యకు, పరిశ్రమల అవసరాలకు మధ్య తీవ్ర అంతరం**

**6వ తరగతి నుంచే నైపుణ్య శిక్షణ ఇవ్వాలని నీతి ఆయోగ్ సూచన**

**డిగ్రీల కంటే నైపుణ్యాలకే ప్రాధాన్యం ఇవ్వాలని సిఫారసు**

# నో పర్మిషన్

## రేవంత్ రెడ్డి అమెరికా పర్యటనకు ఎంఈఏ అనుమతి నిరాకరణ

**పర్యటన కార్యక్రమం హోదాకు, ఉద్దేశానికి తగినట్లు లేదని కేంద్రం స్పష్టీకరణ**

**విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ వెల్లడి**

**అమెరికా పర్యటనను రద్దు చేసుకోవాల్సి వచ్చిందని సీఎంవో ప్రకటన**

**ప్రస్తుతం లండన్‌లో ఉన్న రేవంత్ రెడ్డి**

**హైదరాబాద్ ఆగస్టు 21 ( రిపబ్లిక్ న్యూస్ )**
తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిపాదిత అమెరికా పర్యటనకు అనుమతి ఎందుకు ఇవ్వలేదో విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ (ఎంఈఏ) శుక్రవారం స్పష్టం చేసింది. ముఖ్యమంత్రి హోదాకు, పర్యటన ఉద్దేశానికి అనుగుణంగా కార్యక్రమం లేదని భావించడంతో అమెరికా పర్యటనకు రాజకీయ అనుమతి నిరాకరించినట్లు

మిగతా 2లో.



# డిగ్రీ ఉంది కానీ ఉద్యోగానికి పనికిరారు

## : నీతి ఆయోగ్ సంచలన నివేదిక

**ఢిల్లీ ఆగస్టు 21 ( రిపబ్లిక్ న్యూస్ )**
భారతదేశంలో ఉన్నత విద్య పూర్తిచేస్తున్న వారి సంఖ్య ఏటేటా పెరుగుతున్నా, వారి అర్హతకు తగిన ఉద్యోగాలు పొందడంలో తీవ్రంగా విఫలమవుతున్నారని నీతి ఆయోగ్ ఆందోళన వ్యక్తం చేసింది. దేశంలోని కళాశాల విద్యకు, ఉద్యోగ మార్కెట్ అవసరాలకు మధ్య తీవ్ర అంతరం ఉందని తన తాజా నివేదికలో స్పష్టం చేసింది. "వికసిత్ భారత్ ఏ2047 కోసం నైపుణ్యాలపై పునరాలోచన" పేరుతో ఆగస్టు మధ్యలో విడుదల చేసిన ఈ పత్రంలో పలు కీలక విషయాలను వెల్లడించింది.

నివేదిక ప్రకారం, దేశంలో డిగ్రీ పూర్తి చేస్తున్న వారిలో కేవలం 8.25 శాతం మంది మాత్రమే తమ చదువుకు సంబంధించిన ఉద్యోగాల్లో స్థిరపడుతున్నారు. కళాశాలల్లో బోధించే సిలబస్‌కు, పరిశ్రమల వాస్తవ అవసరాలకు మధ్య ఏమాత్రం పొంతన ఉండటం లేదని నీతి ఆయోగ్ తేల్చి చెప్పింది. చాలా విద్యాసంస్థల్లో పాఠ్యప్రణాళికలు కాలం చెల్లినవిగా ఉన్నాయని, అవి పరిశ్రమల డిమాండ్లకు అనుగుణంగా లేవని పేర్కొంది. బీఏ, బీకాం,




బీఎస్సీ వంటి సాధారణ డిగ్రీలు నేరుగా ఉద్యోగాలను అందించడంలో విఫలమవుతున్నాయని, కనీస స్థాయి ఉద్యోగాలకు కూడా అదనపు ప్రాక్టికల్ నైపుణ్యాలు అవసరమవుతున్నాయని వివరించింది.

ఈ సమస్యపై విద్యార్థుల్లోనూ స్పష్టమైన అవగాహన ఉన్నట్లు నివేదిక తెలిపింది. తమ చదువులో నైపుణ్యాల కొరత ఒక ప్రధాన సమస్య అని 34 శాతం మంది విద్యార్థులు అభిప్రాయపడగా, ఇంటర్వ్యూలకు సరిగా సిద్ధం కాలేకపోతున్నామని మరో 18 శాతం మంది పేర్కొన్నారు. పరిమితంగా ఉండే ప్రభుత్వ ఉద్యోగాల కోసం నెలకొన్న తీవ్రమైన పోటీనే ఈ సంక్షోభానికి నిదర్శనమని నీతి ఆయోగ్ అభిప్రాయపడింది. ఇటీవలి కాలంలో కేవలం 55,000 ప్రభుత్వ పోస్టుల కోసం ఏకంగా 1.86 కోట్ల దరఖాస్తులు రావడం పరిస్థితి తీవ్రతను తెలియజేస్తోందని తెలిపింది.

ఈ సంక్షోభాన్ని అధిగమించేందుకు నీతి ఆయోగ్ కొన్ని కీలక పరిష్కారాలను సూచించింది.

6వ తరగతి నుంచే విద్యార్థులకు ఉపాధి, వ్యవస్థాపక నైపుణ్యాలపై శిక్షణ ప్రారంభించాలి.

అప్రెంటిస్‌షిప్‌లను ఉద్యోగాలు పొందేందుకు ఒక ప్రధాన మార్గంగా మార్చాలి ("అప్రెంటిస్‌షిప్ ఫర్ ఆల్").

నియామకాల్లో డిగ్రీలకే అధిక ప్రాధాన్యం ఇవ్వకుండా, అభ్యర్థుల వాస్తవ నైపుణ్యాలను అంచనా వేసే విధానం ("స్కిల్స్-ఫస్ట్ హైరింగ్") తీసుకురావాలి.

డిగ్రీ కోర్సుల్లో పరిశ్రమలకు సంబంధించిన ప్రాక్టికల్ శిక్షణను తప్పనిసరి చేయాలి.

కేవలం పట్టభద్రుల సంఖ్యను పెంచడం వల్ల ప్రయోజనం లేదని, నైపుణ్యాల అంతరాన్ని పూడ్చకపోతే 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా మారాలన్న లక్ష్యానికి ఆటంకం కలుగుతుందని నీతి ఆయోగ్ హెచ్చరించింది. దేశానికి ఉన్న జనాభా ప్రయోజనం, అవకాశంగా మారాల్సింది పోయి భారంగా మారే ప్రమాదం ఉందని స్పష్టం చేసింది.

# దేశంలో పెరుగుతున్న స్వైన్ ఫ్లూ..

**మొదటి పేజీ తరువాయి**
ఢిల్లీతో పాటు ఇతర ప్రధాన ప్రాంతాల్లోని ఆసుపత్రులలో బెడ్ల లభ్యత, ఐసోలేషన్ వార్డుల ఏర్పాటుతో పాటు అవసరమైన మందులు, టీకాల లభ్యతపై మంత్రి సమగ్రంగా సమీక్షించారు. నేషనల్ సెంటర్ ఫర్ డిసీజ్ కంట్రోల్, ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్, హెల్త్ సెక్రటరీలతో కూడిన బృందానికి నిరంతరం కేసులను పర్యవేక్షించాలని సూచించారు.

ముఖ్యంగా వ్యాధి లక్షణాలు కనిపించిన వెంటనే ముందస్తుగా గుర్తించడం, బాధితులకు సకాలంలో చికిత్స అందించడం.. ప్రజల్లో పరిశుభ్రత, అవగాహన పెంపొందించడం అత్యంత కీలకమని స్పష్టం చేశారు. గ్రామీణ ప్రాంతాలు, మారుమూల జిల్లాల్లో కూడా అవసరమైన ఫ్లూ నిరోధక మందుల కొరత లేకుండా చూడాలని అన్ని రాష్ట్రాల ఆరోగ్య శాఖలను కోరారు.

# దిగ్గజ నటి షావుకారు జానకి కన్నుమూత

**మొదటి పేజీ తరువాయి**
తుదిశ్వాస విడిచినట్లు నటీనటుల సంఘం అధ్యక్షుడు నాజర్ ప్రకటించారు.

రాజమహేంద్రవరానికి చెందిన శంకరమంచి జానకి, సినీ రంగంలో 'షావుకారు జానకి'గా ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. 1950లో ఎల్వీ ప్రసాద్ దర్శకత్వం వహించిన తెలుగు చిత్రం 'షావుకారు'తో ఆమె వెండితెర అరంగేట్రం చేశారు. ఆ సినిమా విజయం తర్వాతే ఆమె పేరుకు ముందు 'షావుకారు' చేరింది.తెలుగు, తమిళం, కన్నడ, మలయాళ భాషల్లో ఆమె సుదీర్ఘ సినీ ప్రయాణం సాగింది. విభిన్న పాత్రలతో ప్రేక్షకులను మెప్పించారు. వెండితెరతో పాటు బుల్లితెరపైనా నటించారు. ఇటీవల కూడా తెలుగు సినిమాల్లో కనిపించారు. ఆమె చివరిసారిగా 2023లో విడుదలైన 'అన్నీ మంచి శకునములే' చిత్రంలో నటించారు.మొత్తంగా షావుకారు జానకి 450కు పైగా సినిమాల్లో నటించారు. నాలుగు తరాల నటీనటులతో కలిసి పనిచేసిన ఘనత ఆమె సొంతం. ఏంజీఆర్, జయలలిత, ఎన్టీఆర్, ఏఎన్ఆర్, శివాజీ గణేశన్, రాజ్‌కుమార్ వంటి దిగ్గజాలతో స్క్రీన్ చేసుకున్న నటిగా ఆమె రికార్డు సృష్టించారు. సినీ రంగానికి చేసిన విశిష్ట సేవలకు గుర్తింపుగా కేంద్ర ప్రభుత్వం 2022లో ఆమెకు పద్మశ్రీ పురస్కారం అందించింది. దశాబ్దాల పాటు సాగిన ఆమె నటనా ప్రస్థానం తెలుగు సినీ చరిత్రలో ప్రత్యేక అధ్యాయంగా నిలిచిపోతుంది.

# నో పర్మిషన్

**మొదటి పేజీ తరువాయి**
ఎంఈఏ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ తెలిపారు.ముఖ్యమంత్రులు, ఇతర ప్రముఖుల విదేశీ పర్యటనలకు రాజకీయ అనుమతి ఇచ్చే ముందు వారి కార్యక్రమాలను మంత్రిత్వ శాఖ పరిశీలిస్తుందని జైస్వాల్ చెప్పారు. సంబంధిత పదవికి, పర్యటన ఉద్దేశానికి తగినట్లుగా కార్యక్రమం ఉండాలని స్పష్టం చేశారు. రేవంత్ రెడ్డి అమెరికా పర్యటన విషయంలో ఆ ప్రమాణానికి అనుగుణంగా కార్యక్రమం లేదని, అందుకే రాజకీయ అనుమతి ఇవ్వలేదని తెలిపారు. బ్రిటన్ పర్యటనకు మాత్రం అనుమతి ఇచ్చినట్లు గుర్తుచేశారు.రేవంత్ రెడ్డి ప్రస్తుతం లండన్‌లో ఉన్నారు. అక్కడి నుంచి అమెరికా వెళ్లి ఆగస్టు 30న హైదరాబాద్ చేరుకోవాల్సి ఉంది. అయితే అమెరికా పర్యటనకు కేంద్రం అనుమతి ఇవ్వకపోవడంతో ఆయన ముందే హైదరాబాద్ చేరుకోనున్నారు. అమెరికా పర్యటనలో ఆయన 'తెలంగాణ రైజింగ్' ప్రతినిధి బృందంతో కలిసి పెట్టుబడిదారులను కలవాల్సి ఉన్నట్లు తెలంగాణ సీఎంవో వెల్లడించింది. ఈ పర్యటనకు రాజకీయ కోణంలో అనుమతి నిరాకరించడంతో పర్యటనను రద్దు చేసుకోవాల్సి వచ్చిందని తెలిపింది.

# నేడు కేరళకు పవన్ కళ్యాణ్

**మొదటి పేజీ తరువాయి**
ఆయుర్వేద థెరపీ చేయించుకోనున్నారు. శస్త్రచికిత్స అనంతరం వైద్యులు పవన్ కళ్యాణ్‌కు పూర్తి విశ్రాంతి తీసుకోవాలని సూచించారు. కొంతకాలం బహిరంగ కార్యక్రమాలకు, అధికారిక విధులకు దూరంగా ఉండాలని కూడా వైద్యులు సూచించినట్లు జనసేన కేంద్ర కార్యాలయం తెలిపింది. అయితే పాలనా బాధ్యతల నేపథ్యంలో ఆయన వారం రోజుల్లోనే క్యాంపు కార్యాలయానికి అందుబాటులోకి వచ్చారు.ఆ తర్వాత ముందుగా ఖరారైన ప్రభుత్వ కార్యక్రమాల్లో పాల్గొనడంతో పాటు వరుసగా శాఖాపరమైన సమీక్షలు, పార్టీ అంతర్గత సమావేశాలు నిర్వహించారు. ఈ క్రమంలో శస్త్రచికిత్స చేసిన కుడి భుజం ప్రాంతంలో వాపు పెరగడంతో పాటు తీవ్రమైన జ్వరం కూడా వచ్చినట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి. ప్రస్తుతం వైద్యుల సలహా మేరకు భుజం పూర్తిస్థాయిలో కోలుకునేలా చికిత్స తీసుకోవాలని పవన్ కళ్యాణ్ నిర్ణయించుకున్నారు. ఇందులో భాగంగానే కేరళలోని ఆయుర్వేద వైద్యాలయంలో ప్రత్యేక ఆయుర్వేద థెరపీ చేయించుకోనున్నారు. వైద్యుల సూచనల మేరకు చికిత్స, విశ్రాంతికి ప్రాధాన్యత ఇస్తూనే తన పాలనా బాధ్యతలను కొనసాగించేందుకు పవన్ కళ్యాణ్ ప్రయత్నిస్తున్నట్లు జనసేన కేంద్ర కార్యాలయం ఓ ప్రకటనలో తెలిపింది.

# రాహుల్ మెరుపు ధర్నా

**మొదటి పేజీ తరువాయి**
వెంటబెట్టుకుని పార్లమెంట్ స్ట్రీట్ పోలీస్ స్టేషన్‌కు వెళ్లారు. అనంతరం సీనియర్ పోలీస్ అధికారి కార్యాలయం బయట బాధితుడితో కలిసి ధర్నాకు కూర్చున్నారు. జులై 20న పరీక్షల పేపర్ లీక్‌లకు నిరసనగా వందలాది మంది విద్యార్థులు పార్లమెంట్ వైపు మార్చ్ చేపట్టిన విషయం తెలిసిందే. ఆ సమయంలో హింసాత్మక ఘటనలు చోటుచేసుకున్నాయి. 'ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్' (ఆర్ఏఎఫ్) సిబ్బంది పెల్లెట్ గన్స్ ఉపయోగించారని కాంగ్రెస్ ఆరోపిస్తోంది. ఈ ఘటనలో గాయపడినట్లు పలువురు నిరసనకారులు చెప్పడంతో పాటు వైద్య నివేదికలు కూడా ఉన్నాయని కాంగ్రెస్ పేర్కొంది.అయితే జులై 20న పెల్లెట్ గన్స్ ఉపయోగించలేదని ఢిల్లీ పోలీసులు పలుసార్లు తెలిపారు. ఈ అంశంపై సీఆర్‌పీఎఫ్ మాత్రం ఇప్పటివరకు స్పందించలేదు. మరోవైపు, గాయపడిన నిరసనకారుల వాంగ్మూలాలు, వైద్య నివేదికలు పెల్లెట్ గన్స్ వాడలేదన్న వాదనపై ప్రశ్నలు లేవనెత్తుతున్నాయని కాంగ్రెస్ పేర్కొంది.



# తెలంగాణ ఆరోగ్య మోడల్ భేష్..

**మొదటి పేజీ తరువాయి**
క్యాన్సర్ కేర్‌పై ప్రత్యేక సంతృప్తి ఈ సమావేశంలో రాష్ట్రంలో అమలు చేస్తున్న క్యాన్సర్ కేర్ మోడల్‌పై ప్రధానంగా చర్చ జరిగింది. ప్రాథమిక దశలోనే క్యాన్సర్‌ను గుర్తించేందుకు నిర్వహిస్తున్న స్క్రీనింగ్ పరీక్షల నుంచి ఎంఎన్‌జే క్యాన్సర్ ఆసుపత్రి ద్వారా అందిస్తున్న అత్యాధునిక రేడియేషన్, సర్జికల్, కీమోథెరపీ సేవల వరకు అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ప్రాణాంతక వ్యాధులతో బాధపడే నిరుపేద రోగులకు జిల్లా, మండల స్థాయిల్లోనే సేవలందించే పాలియేటివ్ కేర్ కేంద్రాల నిర్వహణపై కమిటీ సంతృప్తి వ్యక్తం చేసింది. వైద్య ఖర్చులతో కుటుంబాలు ఆర్థికంగా చితికిపోకుండా ఆరోగ్యశ్రీ పథకం ఆర్థిక కవచంలా నిలుస్తోందని సభ్యులు అభిప్రాయపడ్డారు.

ఈ భేటీలో హైదరాబాద్‌లోని ప్రముఖ జాతీయ పరిశోధనా సంస్థలైన ఐఐసీటీ, సీసీఎంబీ, ఎన్ఐఎన్ ప్రతినిధులు తమ సరికొత్త ఆవిష్కరణలను కమిటీకి వివరించారు. తక్కువ ఖర్చుతో క్యాన్సర్ నివారణ మాలిక్యూల్స్ అభివృద్ధి, క్యాన్సర్ కణాల జన్యుపరమైన మార్పులపై పరిశోధనలు, పోషకాహార లోపాల నివారణ వంటి అంశాలపై తమ ప్రయోగాలను వివరించారు.

**టిమ్స్, ఎయిమ్స్‌పై ఆరా:**
హైదరాబాద్ నలువైపులా సూపర్ స్పెషాలిటీ సేవలను విస్తరించేందుకు ప్రభుత్వం చేపట్టిన తెలంగాణ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (టిమ్స్) ఆసుపత్రుల నిర్మాణాల పురోగతిపై కమిటీ ప్రత్యేకంగా ఆరా తీసింది. బీబీనగర్ ఎయిమ్స్ పనుల వివరాలను కూడా అడిగి తెలుసుకుంది. ప్రభుత్వ రంగ సంస్థల సీఎస్ఆర్ నిధులను ప్రజారోగ్య వ్యవస్థల బలోపేతానికి మరింత సమర్థంగా వినియోగించుకోవాలని కమిటీ సూచించింది.పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ చైర్మన్ ప్రొఫెసర్ రాంగోపాల్ యాదవ్ నేతృత్వంలోని ఈ బృందంలో 21 మంది ఎంపీలు పాల్గొన్నారు. తెలంగాణ నుంచి కమిటీలో సభ్యులుగా ఉన్న ఎంపీలు డాక్టర్ కడియం కావ్య, డాక్టర్ బి.పార్థసారథిరెడ్డి ఈ సమావేశంలో పాల్గొని, రాష్ట్రంలోని క్షేత్రస్థాయి అంశాలను ఇతర సభ్యులకు వివరించారు.

# వివేకా హత్య కేసులో ఈడీ తనిఖీలు..

**మొదటి పేజీ తరువాయి**
తెల్లవారుజాము నుంచే హైదరాబాద్, పులివెందులలోని అవినాశ్ రెడ్డి నివాసాలు, కార్యాలయాల్లో అధికారులు తనిఖీలు చేపట్టారు. రెండు తెలుగు రాష్ట్రాల్లోని దాదాపు 10 ప్రాంతాల్లో వేర్వేరు బృందాలు ఏకకాలంలో ఈ సోదాలు నిర్వహిస్తున్నాయి. అనుమానాస్పద ఆర్థిక లావాదేవీలు, కీలక పత్రాలు, ఆస్తుల వివరాల కోసం అధికారులు ఆరా తీస్తున్నట్లు సమాచారం.

ఈ కేసుతో సంబంధం ఉన్న ఇతర నిందితుల నివాసాల్లోనూ ఈడీ సోదాలు కొనసాగుతున్నాయి. పులివెందులలోని దేవిరెడ్డి శివశంకర్ రెడ్డి, ఎర్ర గంగిరెడ్డి, సునీల్ యాదవ్ ఇళ్లతో పాటు, తొండూరు మండలం టి.తుమ్మలపల్లిలోని ఎర్ర గంగిరెడ్డి నివాసంలోనూ తనిఖీలు జరుగుతున్నాయి. ఈడీ హైదరాబాద్ జోనల్ కార్యాలయ అధికారులు మనీ లాండరింగ్ నిరోధక చట్టం (ప్రీమీూా) కింద ఈ తనిఖీలు చేపట్టారు. హైదరాబాద్, కడప జిల్లా పులివెందులలో కలిపి మొత్తం ఏడు ప్రాంతాల్లో ఏకకాలంలో సోదాలు జరిగాయి. హైదరాబాద్‌లోని కోకాపేటలో ఉన్న అవినాశ్ రెడ్డి విల్లా, పులివెందులలోని ఆయన నివాసంతో పాటు, ఆయన తండ్రి వైఎస్ భాస్కర్ రెడ్డికి చెందిన పులివెందుల భాకరాపురంలోని ఇంట్లోనూ అధికారులు తనిఖీలు చేశారు. మొదట భాస్కర్ రెడ్డి ఇల్లు తాళం వేసి ఉండటంతో, బంధువులను పిలిపించి దానిని తెరిపించారు.

వీరితో పాటు సీబీఐ చార్జ్‌షీట్‌లో పేర్లు ఉన్న దేవిరెడ్డి శివశంకర్ రెడ్డి, యెర్ర గంగిరెడ్డి, సునీల్ యాదవ్, షేక్ దస్తగిరి నివాసాల్లో కూడా ఈడీ సోదాలు నిర్వహించింది. ఈ తనిఖీల సందర్భంగా పలు కీలక పత్రాలు, డిజిటల్ పరికరాలను స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం.

**కేసు నేపథ్యం**
ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి జగన్ కు బాబాయి అయిన వైఎస్ వివేకానంద రెడ్డి, 2019 మార్చి 15న పులివెందులలోని తన నివాసంలో హత్యకు గురయ్యారు. ఈ కేసును మొదట రాష్ట్ర పోలీసులు దర్యాప్తు చేయగా, 2020 మార్చిలో ఏపీ హైకోర్టు ఆదేశాలతో సీబీఐకి బదిలీ అయింది.

ఈ హత్య వెనుక రూ. 40 కోట్ల సుపారీ కుట్ర ఉన్నట్లు అప్రూవర్‌గా మారిన షేక్ దస్తగిరి వాంగ్మూలం ఇచ్చాడు. సీబీఐ దాఖలు చేసిన చార్జ్‌షీట్ల ఆధారంగా, ఈడీ మనీ లాండరింగ్ కోణంలో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తోంది. హత్యకు సంబంధించిన ఆర్థిక లావాదేవీలు, నిధుల మళ్లింపుపైనే ఈడీ ప్రధానంగా దృష్టి సారించింది. తాజా సోదాలు ఈ దర్యాప్తులో కీలక ముందడుగుగా భావిస్తున్నారు.

# సాదిక్ ఖాన్ దొరికాడు!

**మొదటి పేజీ తరువాయి**
కొన్ని రోజులుగా పోలీసులకు చిక్కకుండా తప్పించుకు తిరుగుతున్న అతడిని ఎట్టకేలకు పట్టుకున్నారు. అయితే ఈ విషయాన్ని పోలీసులు గోప్యంగా ఉంచుతున్నట్టు తెలుస్తోంది. ప్రస్తుతం సాదిక్ ఖాన్‌ను కాకినాడకు తరలిస్తున్నట్టు సమాచారం.

**అసలేం జరిగిందంటే..**
పంచాయతీ రాజ్ శాఖలో అసిస్టెంట్ ఇంజనీర్‌గా పనిచేస్తున్న టిల్లాపూడి నూకరాజు, ఆయన భార్య, కుమార్తెతో కలిసి ఈ నెల 16న రాజమహేంద్రవరం వద్ద గోదావరి నదిలో దూకి ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఆత్మహత్యకు ముందు వారు రాసిన సూసైడ్ నోట్‌లో తమ చావుకు కోచ్ సాదిక్ ఖాన్ వేధింపులే కారణమని స్పష్టంగా పేర్కొన్నారు. తన కుమార్తె సౌజన్యను లోబరుచుకునేందుకు ప్రయత్నించాడని, ముస్లిం మతంలోకి మారాలని ఒత్తిడి చేశాడని, తమ కుటుంబంపై తీవ్ర మానసిక ఒత్తిడికి గురిచేశాడని నూకరాజు ఆ లేఖలో ఆరోపించారు.ఈ ఘటన తర్వాత పోలీసులు గాలింపు చర్యలు చేపట్టగా, నూకరాజు, ఆయన కుమార్తె సౌజన్య మృతదేహాలు లభ్యమయ్యాయి. ఆయన భార్య మీనా మృతదేహం కోసం గాలింపు ఇంకా కొనసాగుతోంది. మనవడు ఎలాగోలా ఈదుకుంటూ బయటపడ్డాడు.

**ఐదు బృందాలతో గాలింపు..**
నూకరాజు కుటుంబం ఆత్మహత్య చేసుకున్న నాటి నుంచి సాదిక్ ఖాన్ పరారీలో ఉన్నాడు. అతడిని పట్టుకునేందుకు కాకినాడ జిల్లా పోలీసులు ఐదు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, ఢిల్లీ, ముంబై నగరాల్లో విస్తృతంగా గాలింపు చేపట్టారు. పోలీసులను తప్పించుకునేందుకు సాదిక్ ఖాన్ తన సెల్ ఫోన్‌ను ఉపయోగించకుండా, వేర్వేరు ప్రాంతాలకు మారుతూ జాగ్రత్తలు తీసుకున్నాడు. అయినప్పటికీ, సాంకేతిక ఆధారాలతో అతడి కదలికలను గుర్తించిన పోలీసులు ఢిల్లీలో అదుపులోకి తీసుకున్నారు.

**వివరాల్లోకి వెళితే..**
ఏఈ నూకరాజు మనవడు, కాకినాడలో సాదిక్ ఖాన్ నడుపుతున్న షూటింగ్ అకాడమీలో చేరాడు. దీన్ని అదనుగా చేసుకున్న సాదిక్, నూకరాజు కుటుంబంతో పరిచయం పెంచుకున్నాడు. ముఖ్యంగా, నూకరాజు కుమార్తె సౌజన్యకు మాటలతో వల వేసి, ఆమెను పూర్తిగా తన ఆధీనంలోకి తెచ్చుకున్నాడు. క్రమంగా ఆ ఇంటిపై పట్టు సాధించి, ఇంట్లో ఉన్న బంగారం, నగదు, ఏటీఎం కార్డులను కూడా తన నియంత్రణలోకి తీసుకున్నాడు.

సాదిక్ ఖాన్ పెట్టిన తీవ్ర మానసిక హింసను తట్టుకోలేక నూకరాజు కుటుంబం గోదావరి నదిలో దూకింది. అయితే, సౌజన్య భర్త జగదీశ్వర్ రెడ్డి జూలై 2న మరణించడంతో ఈ వ్యవహారం మరో మలుపు తిరిగింది. జగదీశ్వర్ రెడ్డి మృతిపై అతని తండ్రి భాస్కర్ రెడ్డి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ క్రమంలో పోలీసులు స్వాధీనం చేసుకున్న సౌజన్య రాసిన లేఖలో పలు సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. తన భర్త జగదీశ్వర్ రెడ్డికి సాదిక్ ఖాన్ విషపూరిత పదార్థం ఇచ్చి చంపాడని ఆమె ఆరోపించింది. తన ప్రైవేట్ ఫోటోలను అడ్డం పెట్టుకుని బ్లాక్‌మెయిల్ చేస్తున్నాడని, ఆస్తుల కోసం తనతో పాటు తన తండ్రి నూకరాజును కూడా చంపేస్తానని బెదిరించాడని లేఖలో పేర్కొంది. అంతేకాకుండా, ఇస్లాం మతంలోకి మారాలని తనపై ఒత్తిడి తెచ్చాడని కూడా ఆమె ఆరోపించింది.

భాస్కర్ రెడ్డి ఫిర్యాదు మేరకు సర్పవరం పోలీసులు సాదిక్ ఖాన్‌పై హత్యాప్రయత్నంతో పాటు మరో ఐదు నేరాల కింద కేసు నమోదు చేశారు. కేసు నమోదైన విషయం తెలియగానే సాదిక్ తన మొబైల్ ఫోన్‌ను వదిలేసి పరారయ్యాడు. ఇతరుల ఫోన్ల నుంచి కాల్స్ చేస్తూ రైలులో పారిపోయి ఉంటాడని పోలీసులు అనుమానిస్తున్నారు. కాకినాడ జిల్లాకు చెందిన మూడు, తూర్పుగోదావరికి చెందిన రెండు పోలీసు బృందాలు అతని కోసం ముమ్మరంగా గాలిస్తున్నాయి. మృతుడు జగదీశ్వర్ రెడ్డి ఫోన్ కూడా సాదిక్ వద్దే ఉన్నట్లు సమాచారం.

అకాడమీకి వచ్చే యువతులు, బాలికలనే లక్ష్యంగా చేసుకుని "ప్రత్యేక శిక్షణ" పేరుతో సాదిక్ వారిని ఒంటరిగా కలుస్తాడని, శిక్షణ సమయంలో అనుచితంగా ప్రవర్తిస్తాడని కూడా ఆరోపణలు వస్తున్నాయి. ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది.

# తెలంగాణ కాంగ్రెస్ లో రాజకీయ రచ్చ

**మొదటి పేజీ తరువాయి**
రేవంత్‌రెడ్డిని టార్గెట్ చేస్తూ చేసిన వ్యాఖ్యలు ఆ పార్టీలో ఆజ్యం పోశాయి. మంత్రి పదవి కోసం రాజగోపాల్‌రెడ్డి రేవంత్‌రెడ్డిని టార్గెట్ చేస్తూ ఒత్తిడి పెంచుతున్నారు. సుష్మిత కాంగ్రెస్‌పార్టీలో సీనియర్ నేత కాకపోయినా వరంగల్ జిల్లా రాజకీయాల్లో గుర్తింపు కోసమే ముఖ్యమంత్రిని టార్గెట్ చేసినట్టు రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడ్డారు. రాష్ట్రంలో చాలాచోట్ల గ్రూపు రాజకీయాలు, ఆధిపత్య పోరు, ఎమ్మెల్యేలు, మంత్రులు, డిసిసి అధ్యక్షులు, సీనియర్ నేతలు, కొత్త, పాత నేతల మధ్య సమన్వయలోపం ఆ పార్టీ అధిష్టానాన్ని ఇరకాటంలో పడేస్తోంది. మంత్రి పదవుల విషయంలో ఎమ్మెల్యేలు, కొంతమంది నేతలు వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యే టికెట్లు తమకే కేటాయించాలని ఒత్తిడులు చేయడం, తమకు గుర్తింపు ఇవ్వడం లేదని మరికొందరు ఇలా అసంతృప్తులు రాజేస్తున్నారు. అయితే తమ పార్టీలో ప్రజాస్వామ్యం ఎక్కువని, ఇలాంటివి వచ్చి పోతుంటాయని, త్వరలోనే అన్ని సర్దుకుంటాయని ఆపార్టీ నేతలు అంటున్నారు. అందుకే కాంగ్రెస్‌పార్టీ నాయకత్వం లైట్‌గా తీసుకుందా అన్న ప్రశ్నలు వినిపిస్తున్నాయి. ఇవి టీ కప్పులో తుఫాన్ లాంటివి పలువురు నేతలు అంటున్నారు. లైట్‌గా తీసుకుంటే దీని ప్రభావం భవిష్యత్తులో కాంగ్రెస్‌పార్టీపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఏర్పడడానికి అవకాశం ఉంటుందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడ్డారు.

**వరంగల్‌లో మంట లేపిన సుష్మిత వ్యాఖ్యలు ..**
ఉమ్మడి వరంగల్ జిల్లాలోని పరకాల ఎమ్మెల్యే టికెట్ వ్యవహారంతో మొదలైన వివాదం, మంత్రి కొండా సురేఖ కుమార్తె కొండా సుష్మిత చేసిన సంచలన వ్యాఖ్యలతో తీవ్ర దుమారం రేపింది. తన టార్గెట్ కాంగ్రెస్ పార్టీ కాదని, కేవలం సీఎం రేవంత్ రెడ్డి మాత్రమేనని కొండా సుష్మిత చెప్పి మరింత వేడెక్కించారు. ఈ విషయాన్ని టీపీసీసీతో పాటు కాంగ్రెస్ అధిష్ఠానం తీవ్రంగా పరిగణించినట్లు సమాచారం. సుష్మిత వ్యాఖ్యలు తనకు సంబంధం లేదని మంత్రి కొండా సురేఖ వివరణ ఇచ్చినప్పటికీ, ఎమ్మెల్యేలు వాటిని తిరస్కరిస్తున్నారు. సంబంధం లేనప్పుడు ఎందుకు ఖండించలేదని ప్రశ్నిస్తూ, 20 నుంచి 30 మంది ఎమ్మెల్యేలు సీఎల్పీ వేదికగా అత్యవసరంగా సమావేశం అయ్యారు. కొండా సురేఖ కుంటుంబం మొత్తాన్ని పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని వరంగల్ జిల్లా నేతలు డిమాండ్ చేస్తూ టీపీసీసీకి తీర్మానం పంపినట్లు సమాచారం. చర్య తీసుకునేవరకు కాంగ్రెస్ అధిష్టానం వెళ్లే అవకాశం ఉండదని అంటున్నారు. సుష్మిత వ్యాఖ్యలు పార్టీలో టీ కప్పులో తుఫాన్ లాంటివని కొంతమంది కొట్టిపారేస్తున్నారు. అదే సందర్భంలో కొండా సురేఖతో ఉమ్మడి వరంగల్ నేతలకు పొసగడం లేదు.

**నల్లగొండలో రాజగోపాల్‌రెడ్డి (వ్యాఖ్యలు దుమారం..**
నల్లగొండ డిసిసి అధ్యక్షులు పున్న కైలాష్‌.కు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మధ్య విభేదాలు తారాస్థాయికి చేరాయి. ఒకరంటే ఒకరికి గిట్టని స్థితి. మంత్రి పదవి విషయంలో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సీఎంను బహిరంగంగా విమర్శిస్తున్నారు. ఆయనపై తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల శామేల్ ఘూటు వ్యాఖ్యలు చేశారు. మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ శంకర్ నాయక్ మధ్య విభేదాలతో మిర్యాలగూడ కాంగ్రెస్ కార్యకర్తలు నలిగిపోతున్నారు.

**ఖమ్మం 'హస్తం లో సెగలు రేపుతున్న వేరు కుంపట్లు**
ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీలో అంతర్గత పోరు నానాటికీ ముదిరి పాకాన పడింది. అధికారంలోకి వచ్చామన్న సంతోషం కంటే, స్వపక్షంలోనే ఎవరికి వారే వేరు కుంపట్లు పెట్టుకోవడంతో పాత, కొత్త నాయకుల నడుమ తీవ్రస్థాయి ఖాళీ ఏర్పడింది. జిల్లాను ఏలుతున్న ముగ్గురు కీలక మంత్రుల మధ్య అస్సలు సఖ్యత లేకపోవడం, 'ఎవరికి వారే యమునా తీరే' అన్న చందంగా రాజకీయాలు నడుస్తుండటంతో స్థానిక కాంగ్రెస్ గ్రూపులు తీవ్ర అసంతృప్తితో రగిలిపోతున్నాయి.

రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888
శుక్రవారం 21 ఆగస్టు 2026

## కాంట్రాక్టు ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

**పరిష్కారం కాకపోతే సెప్టెంబర్ 8 నుంచి విధుల బహిష్కరణ**



**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఆగస్టు 21)**
కర్నూలు సర్వజన ఆసుపత్రిలో పనిచేస్తున్న వివిధ క్యాడర్లకు చెందిన కాంట్రాక్టు ఉద్యోగులు తమ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆసుపత్రి సూపరింటెండెంట్, సీఎస్ఆర్ఎంఓ, స్టేట్ క్యాన్సర్ హాస్పిటల్ డైరెక్టర్‌కు సమ్మె నోటీసు అందజేశారు.తమ సమస్యలపై అధికారులు సానుకూలంగా స్పందించకపోతే ఆగస్టు 22 నుంచి నల్లబ్యాడ్జీలు ధరించి శాంతియుతంగా నిరసన కార్యక్రమాలు చేపడతామని ఉద్యోగులు తెలిపారు. అయినప్పటికీ సమస్యలు పరిష్కారం కాకపోతే సెప్టెంబర్ 8వ తేదీ నుంచి పూర్తిగా విధులు బహిష్కరిస్తామని హెచ్చరించారు.ఈ సందర్భంగా పారామెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ సమైక్య జేఏసీ చైర్మన్ డి. శ్రీదేవి, కన్వీనర్ ఈ. రమేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. కాంట్రాక్టు ఉద్యోగుల న్యాయమైన సమస్యలను అధికారులు వెంటనే పరిష్కరించాలని వారు కోరారు.

# ముద్ర లోన్ల పేరుతో సైబర్ మోసాలు

**రుణం ఇప్పిస్తామని నమ్మించి ప్రజలు, రైతుల నుంచి డబ్బులు కాజేస్తున్న సైబర్ నేరగాళ్లు**

**ముందస్తుగా ప్రాసెసింగ్ ఫీజు, ఇన్సూరెన్స్, జీఎస్టీ పేరుతో డబ్బులు అడిగితే అప్రమత్తంగా ఉండాలి: ఎస్పీ విక్రాంత్ పాటిల్**



**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఆగస్టు 21)**
ముద్ర లోన్ మంజూరైందని, తక్కువ వడ్డీకే రుణం ఇప్పిస్తామని నమ్మించి ప్రజలు, రైతులను సైబర్ నేరగాళ్లు మోసం చేస్తున్నారని కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ హెచ్చరించారు. జిల్లా ప్రజలకు సైబర్ మోసాలపై పలు సూచనలు చేశారు.సైబర్ నేరగాళ్లు ఫోన్ కాల్స్, వాట్సాప్ సందేశాలు, సోషల్ మీడియా ద్వారా ప్రజలను సంప్రదిస్తూ రుణం మంజూరైందని నమ్మిస్తున్నారని తెలిపారు. అనంతరం లోన్ ప్రాసెసింగ్ ఫీజు, ఇన్సూరెన్స్, జీఎస్టీ, సెక్యూరిటీ డిపాజిట్ తదితర పేర్లతో ముందుగానే డబ్బులు చెల్లించాలని కోరుతున్నారని చెప్పారు.లోన్ వస్తుందనే ఆశతో వారి మాటలు నమ్మి డబ్బులు పంపిన తర్వాత మరిన్ని డబ్బులు చెల్లించాలని డిమాండ్ చేయడం, ఆపై ఫోన్ స్విచ్ ఆఫ్ చేయడం వంటి మోసాలకు పాల్పడుతున్నారని ఎస్పీ తెలిపారు. గుర్తుతెలియని వ్యక్తులు, సంస్థలు ఇచ్చే రుణ ఆఫర్లను నమ్మవద్దని సూచించారు.లోన్ కోసం ముందుగా వ్యక్తిగత ఖాతాలకు డబ్బులు పంపవద్దని, ఓటీపీ, ఏటీఎం పిన్, సివివి, బ్యాంకు ఖాతా వివరాలను ఎవరికీ వెల్లడించవద్దని ప్రజలకు సూచించారు. అనుమానాస్పద లింకులను క్లిక్ చేయకుండా, రుణాలకు సంబంధించిన వివరాలను అధికారిక బ్యాంకులు లేదా ప్రభుత్వ సంస్థల ద్వారా మాత్రమే నిర్ధారించుకోవాలని తెలిపారు.ఏదైనా అనుమానం వచ్చిన వెంటనే సంబంధిత బ్యాంకు లేదా అధికారులను సంప్రదించాలని ఎస్పీ సూచించారు. సైబర్ మోసానికి గురైన వెంటనే 1930 హెల్ప్‌లైన్‌కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని, అలాగే సైబర్ క్రైమ్.ప్రభుత్వం.లో పోర్టల్ ద్వారా లేదా సమీప పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. జిల్లా సైబర్ క్రైమ్ పోలీసులను కూడా సంప్రదించాలని సూచించారు.మోసానికి గురైన తర్వాత స్పందించడం కంటే ముందుగానే అప్రమత్తంగా ఉండటమే అత్యంత ముఖ్యమని ఎస్పీ విక్రాంత్ పాటిల్ పేర్కొన్నారు. ప్రజలు సైబర్ నేరాలపై అవగాహన పెంచుకుని, గుర్తుతెలియని రుణ ఆఫర్ల విషయంలో జాగ్రత్తగా వ్యవహరించాలని కోరారు.

# చేయి కోల్పోయిన దివ్యాంగులకు "చేయూత"

**ఉచితంగా ఎల్ ఎన్ 4 కృత్రిమ చేతులు పంపిణీ**

**ఒక్క అవకాశం.. ఓ జీవితానికి కొత్త మలుపు**

**పేద దివ్యాంగులకు రోటరీ--రెడ్‌క్రాస్ అండ**

**అనంతపురం జిల్లా రోటరీ క్లబ్ 3160**

**ఆగస్టు 30న ప్రత్యేక కార్యక్రమం**

**అర్హులు ముందస్తుగా నమోదు చేసుకోవాలి**





**అనంతపురం ప్రతినిధి, ఆగస్టు 21,(రిపబ్లిక్ న్యూస్):**
చేయి కోల్పోయిన ప్రతి వ్యక్తి కేవలం ఓ అవయవాన్నే కాదు.. దానితో ముడిపడిన ఉపాధి అవకాశాలను, స్వయం ఆధారిత జీవితాన్ని కూడా కోల్పోయే పరిస్థితి ఏర్పడుతోంది. ముఖ్యంగా పేద కుటుంబాలకు చెందిన దివ్యాంగులు ఖరీదైన కృత్రిమ చేయిని కొనుగోలు చేయలేక నిత్యజీవితంలో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇలాంటి వారికి అండగా నిలిచి.. వారి జీవితాల్లో మళ్లీ ఆత్మవిశ్వాసం నింపేందుకు రోటరీ, రెడ్‌క్రాస్ సంస్థలు "చేయూత" అందించేందుకు ముందుకొచ్చాయి. పనులు చేసుకునేందుకు వీలుగా రూపొందించిన ఎల్ఎన్4 కృత్రిమ చేతులను పూర్తిగా ఉచితంగా అందించేందుకు ఈ ప్రాజెక్టును చేపట్టాయి.

**అవసరమైన వారు సద్వినియోగం చేసుకోవాలి**

"చేయూత" ప్రాజెక్టులో భాగంగా అనంతపురంలో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించి అర్హులైన దివ్యాంగులకు కృత్రిమ చేతులను అందించనున్నారు. చేయి కోల్పోయినప్పటికీ మిగిలిన చేయి భాగంతో సాధారణ పనులు చేసుకునే అవకాశం కల్పించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశంగా నిర్వాహకులు తెలిపారు. కృత్రిమ చేయి అవసరమైన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.చేయి కోల్పోయిన దివ్యాంగుల్లో మోచేయికి దిగువన కనీసం నాలుగు అంగుళాల మేర చేయి మిగిలి ఉన్నవారు ఎల్ఎన్4 కృత్రిమ చేయి పొందేందుకు అర్హులు. అర్హత కలిగిన వారు ముందస్తుగా తమ పేర్లను నమోదు చేసుకోవాలని నిర్వాహకులు సూచించారు.కృత్రిమ చేయి అవసరమైన వారు 8866 306 969 హెల్ప్‌లైన్ నంబర్‌కు ఫోన్ చేసి ముందస్తుగా నమోదు చేసుకోవాలి. కార్యక్రమానికి సంబంధించిన ఇతర వివరాలను కూడా హెల్ప్‌లైన్ ద్వారా తెలుసుకోవచ్చని తెలిపారు.

**ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యత తీసుకోవాలి**

ఈ కార్యక్రమానికి సంబంధించిన సమాచారం అవసరమైన దివ్యాంగులకు చేరేలా ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యత తీసుకోవాలని నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు. మీకు తెలిసిన చేయి కోల్పోయిన దివ్యాంగులు, వారి కుటుంబ సభ్యులకు ఈ సమాచారం అందించడంతో పాటు సామాజిక మాధ్యమాల్లోనూ విస్తృతంగా షేర్ చేయాలని కోరారు.

"చేయి" లేకపోయినా.. జీవనాధారం ఆగిపోకూడదు అని ఆర్థిక ఇబ్బందుల కారణంగా కృత్రిమ చేయి పొందలేక ఉపాధికి దూరమవుతున్న పేద దివ్యాంగులకు ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని నిర్వాహకులు తెలిపారు. ఒక కృత్రిమ చేయి వారికి రోజువారీ పనులు చేసుకునే సామర్థ్యాన్ని పెంచడమే కాకుండా.. తమపై తాము ఆధారపడే ధైర్యాన్ని కూడా అందిస్తుందని పేర్కొన్నారు.

**చేయూతనిద్దాం .. నమ్మకాన్ని నింపుదాం**

కృత్రిమ చేయి అవసరమైన ఒక్క దివ్యాంగుడికి ఈ సమాచారం చేరేలా ప్రతి ఒక్కరూ సహకరించాలని రోటరీ, రెడ్‌క్రాస్ ప్రతినిధులు కోరారు. "చేయి లేని దివ్యాంగులకు మనమూ చేయూతనిద్దాం.. వారి జీవితాల్లో మళ్లీ నమ్మకాన్ని నింపుదాం" అంటూ విజ్ఞప్తి చేశారు.

# వరలక్ష్మి వ్రతానికి పోటెత్తిన భక్తులు





**అనంతపురం ప్రతినిధి, ఆగస్టు 21,(రిపబ్లిక్ న్యూస్):**
వరలక్ష్మి వ్రతం సందర్భంగా అనంతపురం పట్టణంలోని కొత్తూరు అమ్మవారిశాలలో శుక్రవారం ప్రత్యేక పూజా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. వ్రతాన్ని పురస్కరించుకుని అమ్మవారిని ప్రత్యేక పూల అలంకరణతో పాటు స్వర్ణాభరణాలతో అత్యంత సుందరంగా అలంకరించారు. వివిధ రకాల పుష్పాలతో ఆలయాన్ని అలంకరించడంతో భక్తులను విశేషంగా ఆకట్టుకుంది.
వరలక్ష్మి వ్రతం సందర్భంగా తెల్లవారుజాము నుంచే మహిళా భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి చేరుకున్నారు. అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు, వ్రతాలు నిర్వహించేందుకు భక్తులు బారులు తీరారు. ముఖ్యంగా మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై వరలక్ష్మీదేవికి పూజలు నిర్వహించి, తమ కుటుంబాలు సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఆలయ ప్రాంగణం భక్తుల రద్దీతో సందడిగా మారింది.

**వరలక్ష్మి వ్రతానికి విశిష్టమైన ప్రాధాన్యం ఉంది**

వ్రతం సందర్భంగా ఆలయ అర్చకులు ప్రత్యేక పూజా కార్యక్రమాలకు విస్తృత ఏర్పాట్లు చేశారు. అమ్మవారికి అభిషేకాలు, ప్రత్యేక అర్చనలు, పుష్పాలంకరణలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలను అందజేశారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ నిర్వాహకులు ఏర్పాట్లు చేపట్టారు.ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకుడు కుమార్‌స్వామి మాట్లాడుతూ వరలక్ష్మి వ్రతానికి విశిష్టమైన ప్రాధాన్యం ఉందన్నారు. శ్రావణ మాసంలో నిర్వహించే వరలక్ష్మి వ్రతాన్ని భక్తిశ్రద్ధలతో ఆచరిస్తే అమ్మవారి అనుగ్రహం లభిస్తుందని తెలిపారు. కుటుంబ సభ్యుల ఆరోగ్యం, ఐశ్వర్యం, సుఖసంతోషాల కోసం మహిళలు ఈ వ్రతాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారని చెప్పారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలని ఆకాంక్షించారు.

# గుండెల్లో పెట్టుకొని బాధ్యతగా పనిచేస్తా

**నూతన ఎమ్మెల్సీ దళవాయి రమాదేవి**

**ఎమ్మెల్సీ రమాదేవికి జిల్లాలో ఘన స్వాగతం**

**భారీ గజమాలలతో రమాదేవిని సత్కరించిన వడ్డెరలు**



**అనంతపురం ప్రతినిధి, ఆగస్టు 21,(రిపబ్లిక్ న్యూస్):**
వడ్డెర సామాజిక వర్గ ప్రజలను తమ గుండెల్లో పెట్టుకొని బాధ్యతాయుతంగా శక్తి వంచన లేకుండా బాధ్యతగా పని చేస్తానని నూతన ఎమ్మెల్సీ దళవాయి రమాదేవి పేర్కొన్నారు. ఈ సందర్భంగా అనంతపురం నగరానికి చెందిన వడ్డెర సామాజికవర్గ నాయకురాలు దళవాయి రమాదేవికి ఎమ్మెల్సీ పదవి దక్కడంతో జిల్లాలో బీసీ వర్గాల్లో హర్షాతిరేకాలు వ్యక్తమయ్యాయి. నూతన ఎమ్మెల్సీగా ఎంపికైన అనంతరం తొలిసారిగా జిల్లాకు వచ్చిన రమాదేవికి తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, బీసీ సంఘాల ప్రతినిధులు, వడ్డెర సామాజికవర్గీయులు ఘన స్వాగతం పలికారు. జిల్లాలోకి ప్రవేశించిన ఆమె గుత్తి మండల పరిధిలోని బాట సుంకులమ్మ ఆలయాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అనంతపురం నగరంలోని తపోవనం వద్దకు చేరుకోగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, ఎంపీ అంబికా లక్ష్మీనారాయణతో పాటు బీసీ, వడ్డెర సంఘాల నాయకులు, టీడీపీ శ్రేణులు పెద్ద ఎత్తున స్వాగతం పలికారు. అక్కడి నుంచి ఎమ్మెల్సీ రమాదేవి, ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, ఎంపీ అంబికా లక్ష్మీనారాయణల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. తపోవనం, బళ్లారి రోడ్డు, గడియార స్తంభం, సప్తగిరి సర్కిల్, శ్రీకంఠం సర్కిల్ మీదుగా ర్యాలీ కొనసాగి ఆర్ట్స్ కళాశాల వద్ద ఉన్న దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు కాంస్య విగ్రహం వద్దకు చేరుకుంది. అక్కడ ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ర్యాలీ మార్గంలో బీసీ, వడ్డెర సంఘాల నాయకులు, పార్టీ కార్యకర్తలు భారీ గజమాలలతో రమాదేవిని సత్కరించి అభినందనలు తెలిపారు.

**వడ్డెర్ల సమస్యలను శాసన మండలి వేదికగా వినిపిస్తా**

ఈ సందర్భంగా ఎమ్మెల్సీ దళవాయి రమాదేవి మాట్లాడుతూ బీసీల్లో అట్టడుగు వర్గానికి చెందిన తనకు శాసన మండలిలో అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సామాన్య కార్యకర్తగా, క్లస్టర్ ఇన్‌ఛార్జిగా పార్టీ కోసం పనిచేసిన తనకు ఎమ్మెల్సీ పదవి దక్కడం టీడీపీ నాయకత్వానికి బీసీల పట్ల ఉన్న నిబద్ధతకు నిదర్శనమన్నారు. వడ్డెర్ల సమస్యలను శాసన మండలి వేదికగా బలంగా వినిపిస్తానని, తన సామాజికవర్గంతో పాటు బీసీలకు న్యాయం జరిగేలా బాధ్యతగా పనిచేస్తానని పేర్కొన్నారు.

**రూ.38 వేల కోట్ల బడ్జెట్ కేటాయించిన ఘనత కూటమిదే**

ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ టీడీపీలో క్రమశిక్షణతో, బాధ్యతతో పనిచేసే కార్యకర్తలకు తగిన గుర్తింపు లభిస్తుందనడానికి దళవాయి రమాదేవి ప్రత్యక్ష ఉదాహరణ అన్నారు. క్లస్టర్ ఇన్‌ఛార్జిగా పనిచేసినప్పటి నుంచి పార్టీ అప్పగించిన ప్రతి బాధ్యతను ఆమె సమర్థంగా నిర్వహించారని తెలిపారు. అనంతపురం ఆడబిడ్డకు ఎమ్మెల్సీ పదవి ఇచ్చినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ధన్యవాదాలు తెలిపారు. బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పించడంతో పాటు రూ.38 వేల కోట్ల బడ్జెట్ కేటాయించిన ఘనత కూటమి ప్రభుత్వానిదేనన్నారు. " బీసీలంటే టీడీపీ.. టీడీపీ అంటే బీసీలు " అని పేర్కొన్నారు.







**ఐక్యంగా పనిచేసి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలి**

ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ బీసీలపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ప్రత్యేక అభిమానం ఉందని అన్నారు. ఒక సామాన్య బీసీ మహిళను పిలిచి ఎమ్మెల్సీ పదవి ఇచ్చారని, బీసీల సంక్షేమం, అభివృద్ధికి టీడీపీ ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతోందన్నారు. మంత్రి నారా లోకేష్ యువగళం పాదయాత్రలో ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నారని పేర్కొన్నారు. అందరూ ఐక్యంగా పనిచేసి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని పిలుపునిచ్చారు.

**సుంకులమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు**

ఎమ్మెల్సీగా ఎంపికైన అనంతరం గుత్తి మండల పరిధిలోని బాట సుంకులమ్మ అమ్మవారిని దళవాయి రమాదేవి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వడ్డెర సంఘం సభ్యులు ఆమెకు శాలువా కప్పి పూలమాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం ఎన్డీఏ నాయకుల చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించి, రమాదేవికి ఎమ్మెల్సీ పదవి దక్కడంపై మిఠాయిలు పంచుకుని ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సూర్యవంశ వడియా రాజుల సంఘం అధ్యక్షుడు పీట్ల చిరంజీవి, ఓసీసీఐ రాష్ట్ర అధ్యక్షురాలు లక్ష్మీదేవమ్మ, ఓసీసీఐ లైఫ్ మెంబర్ వరదరాజులు, సంఘం ఉపాధ్యక్షులు తొండపాడు రామాంజి, చంద్ర, ధర్మపురం మాజీ సర్పంచ్ రామచంద్ర, సంఘం గౌరవాధ్యక్షుడు ఎమ్మెల్యే వెంకటరాముడు, పోదొడ్డి సుధాకర్, వెంకటేష్, ఎంగిలిబండ వెంకటరాముడు, వీరాంజి, మునేష్, చెర్లోపల్లె రమేష్, నాగరాజు, రాజు, మామిడొడ్డి రమేష్, సురేష్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ అవార్డు గ్రహీత సీఐ రామారావుకు సన్మానం



**గుత్తి ఆగస్టు 21 (రిపబ్లిక్ న్యూస్ ):** 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జిల్లా స్థాయిలో ఉత్తమ అవార్డు అందుకున్న గుత్తి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రామారావును పలువురు నాయకులు ఘనంగా సన్మానించారు. ఆగస్టు 15న జరిగిన కార్యక్రమంలో ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, జిల్లా కలెక్టర్ ఆనంద్‌బాబు, ఎస్పీ జగదీష్ చేతుల మీదుగా సీఐ రామారావు ఉత్తమ అవార్డు అందుకున్నారు.ఈ సందర్భంగా తెగదొడ్డి తిమ్మారెడ్డి, బీజేకేఎం రాయలసీమ జోన్ ఇన్‌చార్జి, విశ్వహిందూ పరిషత్ గుత్తి మండల అధ్యక్షుడు శంకర్‌నారాయణ గుప్తా, గుత్తి కోట పరిరక్షణ కమిటీ గౌరవ అధ్యక్షుడు పామిరెడ్డి వెంకట్రామిరెడ్డి, కొత్తపేట వెంకటేశ్వర ఆలయ కమిటీ అధ్యక్షుడు నాగేపల్లి లక్ష్మయ్య, బీజేపీ జిల్లా ఓబీసీ నాయకుడు ఎం. రామాంజినేయులు తదితరులు సీఐని సన్మానించి అభినందించారు.

## గుత్తి కోటను సందర్శించిన గేట్స్ విద్యార్థులు




**గుత్తి ఆగస్టు 21 (రిపబ్లిక్ న్యూస్):** గేట్స్ ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన మొదటి సంవత్సరం విద్యార్థులు గుత్తి కోటను సందర్శించారు. ఈ సందర్భంగా కోటలోని చారిత్రక ప్రదేశాలు, పురాతన కట్టడాలను పరిశీలించి కోట చరిత్రను తెలుసుకున్నారు.గుత్తి కోట సంరక్షణ సమితి అధ్యక్షుడు విజయభాస్కర్, పురావస్తు శాఖ సిబ్బంది విద్యార్థులకు కోట చారిత్రక ప్రాధాన్యం, పురాతన కట్టడాలు, చారిత్రక ఆనవాళ్ల గురించి వివరించారు.ఈ సందర్భంగా విజయభాస్కర్ మాట్లాడుతూ.. పుస్తకాల్లో చదివే చరిత్రను చారిత్రక ప్రదేశాలను ప్రత్యక్షంగా సందర్శించడం ద్వారా మరింత సులభంగా అర్థం చేసుకోవచ్చన్నారు. యువతలో చారిత్రక వారసత్వంపై అవగాహన పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు. గుత్తి కోట ప్రాధాన్యాన్ని భవిష్యత్ తరాలకు పరిచయం చేయాలని పేర్కొన్నారు.కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు, కోట సంరక్షణ సమితి సభ్యులు, పురావస్తు శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# వెల్త్ అండ్ హెల్త్ స్కాం బాధితుడు మృతి

**ఆళ్లగడ్డ ఆగష్టు 21రిపబ్లిక్ న్యూస్**



ఆళ్లగడ్డ తాలూకా దొర్నిపాడు మండలం దొర్నిపాడు గ్రామానికి చెందిన దూదేకుల మౌలాలి 50 సంవత్సరాలు ఇతను దొర్నిపాడు గ్రామంలో కొద్ది రోజుల క్రితం 4 గురు వ్యక్తులు కలిసి వెల్త్ అండ్ హెల్త్ అనే స్కీమ్ పెట్టి పెద్ద మొత్తం లో డబ్బులు వసూలు చేసి బోర్డ్ తిప్పేయడం జరిగింది అందులో ఒక బాధితుడు మౌలాలి ఈరోజు అనగా 21-8-2026వ తేదీ తెల్లవారుజామున సుమారు 03:00 గంటల సమయంలో హార్ట్ స్ట్రోక్ వల్ల చనిపోయినాడు. మౌలాలి వెల్త్ అండ్ హెల్త్ అసోసియేషన్ లో 3,60,000కట్టినాడని ఇతనికి కేవలం ఒక నెల జీతం 40,000 రూపాయలు మాత్రమేడబ్బు పడిందని మిగతా డబ్బులు రావనే మనస్థాపంతో నెల రోజులుగా అనారోగ్యశీ తో బాధపడుతూ నిన్న రాత్రి మరణించాడని ఇతనికి పెళ్లి కానీ ముగ్గురు ఆడపిల్లలు వున్నారని కావున ప్రభుత్వం న్యాయం చేయాలనీ కుటుంబ సభ్యులు కోరారు. మృతుడు మౌలాలికి హార్ట్ స్టంట్ వేసినారు గత నెల రోజులు నుండి అనారోగ్యంతో ఉండినాడు ఇతనికి ముగ్గురు ఆడపిల్లలు సంతానం ఇంకా ఎవరికి మ్యారేజ్ కాలేదు, మృతుడు మౌలాలి వెల్త్ అండ్ హెల్త్ అసోసియేషన్ లొ డబ్బులు కట్టి తిరిగి రాలేదని మనస్థాపంతోనే హార్ట్ స్ట్రోక్ వల్ల చనిపోయినాడు,

## వరలక్ష్మి దేవి వ్రతంలో పాల్గొన్న ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ





**ఆళ్లగడ్డ ఆగస్టు 21 రిపబ్లిక్ న్యూస్** శ్రావణ వరలక్ష్మీ వ్రతం సందర్భంగా ఈరోజు భూమా అఖిలప్రియ నివాసంలో శ్రీ వరలక్ష్మీ దేవి పూజను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆడపడుచులకు తాంబూలాలు అందించి ఆశీస్సులు తీసుకున్నాను. ఆ మహాలక్ష్మి అనుగ్రహంతో మన ఆళ్లగడ్డ ప్రజలందరి ఇళ్లలో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు నిండాలని మనస్ఫూర్తిగా ప్రార్థించారు అందరికీ వరలక్ష్మీ వ్రత శుభాకాంక్షలు.తెలిపారు.

## నూతన గృహ ప్రవేశానికి హాజరైన భూమా కిషోర్ రెడ్డి





**ఆళ్లగడ్డ ఆగస్టు 21రిపబ్లిక్ న్యూస్** ఆళ్లగడ్డ తాలూకా చాగలమర్రి మండలం లోని చింతలచెరువు గ్రామం లో నూతన గృహప్రవేశం కార్యక్రమానికి వైస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి భూమా కిషోర్ రెడ్డి హాజరైనారు చాగలమర్రి మండలం చింతలచెరువు గ్రామానికి చెందిన రామనాథ్ రెడ్డి నూతన గృహప్రవేశంసందర్బంగా కార్యక్రమానికి హాజరైన వైఎస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శి భూమా కిషోర్ రెడ్డి గారు.

## మాజీ ముఖ్యమంత్రి ని కలిసిన గంగుల బ్రిజేంద్రారెడ్డి



**ఆళ్లగడ్డ ఆగష్టు 21 రిపబ్లిక్ న్యూస్**
ఆళ్లగడ్డ మాజీ ఎమ్మెల్యే గంగుల.బ్రీజెంద్రారెడ్డి హైదరాబాద్‌లోని జలవిహార్ గ్రాండ్ లాన్స్‌లో జరిగిన సీనియర్ ఐపీఎస్ అధికారి పీఎస్ఆర్ ఆంజనేయులు కుమారుని వివాహ వేడుకలలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీ వైయస్ జగన్ మోహన్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిశారు.

## శ్రీ శ్రీ శ్రీ కలికామాత దేవస్థానం లో వరలక్ష్మి వ్రతం వేడుకలు





**ఆళ్లగడ్డ ఆగష్టు 21రిపబ్లిక్ న్యూస్**
శ్రావణ శుక్రవారం వరలక్ష్మీ వ్రతం సందర్భంగా ఆళ్లగడ్డ పట్టణంలోని విశ్వరూప నగర్ లో గల శ్రీ శ్రీ శ్రీ కాళికామాత దేవస్థానం నందు వరలక్ష్మీ వ్రతం మరియు శ్రీ చక్ర కుంకుమార్చన పూజలు ఘనంగా నిర్వహించారు వరలక్ష్మి వ్రతం సందర్భంగా మహిళా భక్తులు తెల్లవారుజామునుంచె ఆలయానికి చేరుకొని అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు, వ్రతాలు చేసి తమ కుటుంబాలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నారు.

## పాపానాయుడుపేట ద్రౌపదీ సమేత ధర్మరాజుల స్వామి బ్రహ్మోత్సవాల్లో గుడిమల్లం ఆలయ 'సారె'





**రేణిగుంట ఆగష్టు: 21(రిపబ్లిక్ న్యూస్ )**
శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఆదేశాల మేరకు గుడిమల్లం శ్రీ పరశురామేశ్వర స్వామి దేవస్థానం తరపున శుక్రవారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు.పాపానాయుడుపేటలో వెలసియున్న శ్రీ ద్రౌపదీ సమేత ధర్మరాజుల స్వామి వారి బ్రహ్మోత్సవాల సందర్భంగా గుడిమల్లం ఆలయ చైర్మన్ బత్తల గిరి నాయుడు ఆధ్వర్యంలో స్వామివార్లకు సాంప్రదాయబద్ధంగా పట్టువస్త్రాలు, సారెను సమర్పించారు.ఈ సందర్భంగా పాపానాయుడుపేటలోని ద్రౌపదీ సమేత ధర్మరాజుల స్వామి ఆలయ చైర్మన్, పాలకమండలి సభ్యులు, కార్యనిర్వహణాధికారి (ఈఓ) గుడిమల్లం దేవస్థాన బృందానికి ఘనంగా స్వాగతం పలికారు. ఆలయ మర్యాదలతో వారికి స్వాగత ఏర్పాట్లు పూర్తి చేసి, భక్తిశ్రద్ధలతో సారెను స్వీకరించారు. రెండు దేవస్థానాల ప్రతినిధుల సమక్షంలో జరిగిన ఈ వేడుక ఉత్సవాల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.ఈ కార్యక్రమంలో గుడిమల్లం ఆలయ చైర్మన్ బత్తల గిరి నాయుడుతో పాటు కార్యనిర్వహణాధికారి, పాలకమండలి సభ్యులు రాజ్ కుమార్, ఉషా, బాబు పాల్గొన్నారు. వారితో పాటు గ్రామస్తులు పద్మనాభ నాయుడు, సురేష్ నాయుడు, హేమ సుందరం, రాజా మరియు పెద్ద సంఖ్యలో గ్రామ మహిళలు, భక్తులు పాల్గొని స్వామివారి కృపకు పాత్రులయ్యారు. కార్యక్రమంలో ధర్మకర్తలు తంబ జ్యోతి జూలర్ సుబ్రహ్మణ్యం మొదలి, తంబ మురగప్ప మొదలి, వల్లత్తూర్ రాదాయ్య మొదలి, వంగనూరు క్రిష్టప్ప మొదలి, తంబా శ్రీనివాసు మొదలి, మేకలత్తూర్ అర్జున్ బాబు, మేకలత్తూర్ రవికుమార్, దండ మాధవయ్య, కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## అహోబిలం మఠం లో వరలక్ష్మి వ్రతం వేడుకలు





**ఆళ్లగడ్డ ఆగష్టు 21 రిపబ్లిక్ న్యూస్** ఆళ్లగడ్డ మండలం లోని అహోబిలం గ్రామంలో వెలసిన శ్రీ అహోబిల మఠం పరంపరాధీన శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానంలో వరలక్ష్మీ వ్రతం 21.08.2026 శుక్రవారం, అహోబిలం శ్రీ అహోబిల మహాక్షేత్రంలో వరలక్ష్మి వ్రతం సందర్భంగా శుక్రవారం ఉదయం 10.00 గంటలకు శ్రీ అమృతవల్లి అమ్మవారికి నవ కలశ పూర్వక పంచామృతాభిషేకం నిర్వహించారు. సాయంత్రం 6.00 గంటలకు అమ్మవారికి ఆలయ ప్రాకారంలో ఉత్సవం జరుగుతుంది.అనంతరం రంగ మంటపంలో ఊంజల్ సేవ నిర్వహించి భక్తులకు అమ్మవారి ప్రసాదాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారిని భక్తి శ్రద్దలతో పూజించారు.

## చిరంజీవి బర్తడే సందర్బంగా పేసెంట్లకు పండ్లు బ్రేడ్డు పంపిణీ

**ఆళ్లగడ్డ మెగా యూత్ ఫోర్స్ కమిటీ ఆధ్వర్యంలో**





**ఆళ్లగడ్డ ఆగష్టు 21 రిపబ్లిక్ న్యూస్**
ఆళ్లగడ్డ పట్టణం లోని చిరంజీవి మెగా యూత్ ఆధ్వర్యంలో ఆళ్లగడ్డ నియోజవర్గం మెగా యూత్ ఫోర్స్ కన్వీనర్ పసుల నరేంద్ర ఆధ్వర్యంలో పద్మభూషణ్ డాక్టర్ మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకల మూడు రోజుల ప్రోగ్రాం లో భాగంగా ఈరోజు రెండవ రోజు ఆళ్లగడ్డ గవర్నమెంట్ హాస్పిటల్ లో పేషెంట్లకు బెడ్డు,పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలోచిరంజీవి మెగా పోర్స్ నాయకులు, అభిమానులు కేశవ. బావికాడి గురప్ప. భవాని శంకర్. బ్రహ్మేంద్ర కుమార్. తులసి. కోటి. చైతన్య. సచిన్. పెద్దఎత్తున పాల్గొన్నారు.

# బండ్ల గణేష్ ఇంటికి ఎమ్మెల్యే పరిటాల సునీత

**నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే -పట్టుచీరలు ప్రత్యేక కానుకగా అందించిన పరిటాల సునీత**





**హైదరాబాద్ ప్రతినిధి, ఆగస్టు 21,(రిపబ్లిక్ న్యూస్):**
సినీనటుడు, నిర్మాత బండ్ల గణేష్ నివాసానికి రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత శుక్రవారం వెళ్లారు. ఇటీవల బండ్ల గణేష్ కుమార్తె జనని, సూర్య తేజ వివాహ వేడుకలు ఘనంగా జరిగినప్పటికీ అనివార్య కారణాల వల్ల తాను హాజరు కాలేకపోయిన నేపథ్యంలో.. అనంతరం స్వయంగా వారి ఇంటికి వెళ్లి నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా జనని, సూర్య తేజలకు ధర్మవరం సంప్రదాయ పట్టువస్త్రాలను అందించి వివాహ శుభాకాంక్షలు తెలిపారు. ఫిల్మ్‌నగర్‌లోని బండ్ల గణేష్ నివాసానికి చేరుకున్న పరిటాల సునీతకు గణేష్ దంపతులు ఆత్మీయంగా స్వాగతం పలికారు.

**"శ్రీరాములయ్య" సినిమాతో..పరిటాల రవితో సాన్నిహిత్యం**

కుటుంబ సభ్యులతో కలిసి కొద్దిసేపు సంతోషంగా గడిపిన ఆమె.. ఇటీవల జరిగిన వివాహ వేడుకలు, కుటుంబ విషయాలను అడిగి తెలుసుకున్నారు. జనని, సూర్య తేజల వైవాహిక జీవితం సుఖసంతోషాలతో సాగాలని ఆకాంక్షిస్తూ వారికి పెద్దల ఆశీస్సులు అందించారు. ఇటీవల జరిగిన వివాహ వేడుకకు పరిటాల కుటుంబం తరఫున పరిటాల శ్రీరామ్, పరిటాల సిద్ధార్థ హాజరై నూతన దంపతులను ఆశీర్వదించిన విషయం తెలిసిందే. అయితే ఎమ్మెల్యే సునీత హాజరు కాలేకపోవడంతో.. శుక్రవారం ప్రత్యేకంగా బండ్ల గణేష్ ఇంటికి వెళ్లి వధూవరులను కలుసుకున్నారు. ఈ సందర్భంగా ఇరు కుటుంబాల మధ్య ఉన్న చిరకాల అనుబంధం మరోసారి వెలుగులోకి వచ్చింది. బండ్ల గణేష్ తన సినీ ప్రయాణం ప్రారంభమైన రోజుల నుంచి పరిటాల కుటుంబంతో తనకున్న పరిచయాన్ని గుర్తుచేసుకున్నారు. ముఖ్యంగా "శ్రీరాములయ్య" సినిమా సమయంలో పరిటాల రవితో ఏర్పడిన సాన్నిహిత్యాన్ని ఆయన ఈ సందర్భంగా ప్రస్తావించారు.

**నూతన జీవితం సుఖసంతోషాలతో సాగాలి: ఎమ్మెల్యే**

పరిటాల రవితో కలిసి గడిపిన రోజులను నెమరువేసుకున్న బండ్ల గణేష్.. ఆయన వ్యక్తిత్వం, ఆత్మీయతను ఎప్పటికీ మరువలేనని పేర్కొన్నట్లు సమాచారం. సినిమా రంగం, రాజకీయాలు, కుటుంబ విషయాలపై ఇరు కుటుంబాల సభ్యులు ఆత్మీయంగా ముచ్చటించుకున్నారు. చాలా కాలంగా కొనసాగుతున్న పరిచయం, సాన్నిహిత్యం ఈ భేటీలో మరోసారి స్పష్టమైంది. నూతన వధూవరులకు ధర్మవరం పట్టువస్త్రాలు అందించడం కూడా ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. సంప్రదాయానికి ప్రతీకగా నిలిచే ధర్మవరం పట్టువస్త్రాలను అందించిన సునీత.. జనని, సూర్య తేజల నూతన జీవితం ఆనందం, ఆరోగ్యం, సుఖసంతోషాలతో సాగాలని ఆకాంక్షించారు. వివాహానికి వ్యక్తిగతంగా హాజరు కాలేకపోయినా ప్రత్యేకంగా ఇంటికి వచ్చి తమ కుమార్తె, అల్లుడిని ఆశీర్వదించినందుకు బండ్ల గణేష్ దంపతులు ఎమ్మెల్యే పరిటాల సునీతకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులంతా ఆత్మీయంగా కలుసుకోవడంతో బండ్ల గణేష్ నివాసంలో స్నేహపూర్వక వాతావరణం నెలకొంది.

## రేణిగుంట గంగమ్మ జాతర లో ఘర్షణలు 13మంది పై కేసులు, రిమాండ్.....



**రేణిగుంట ఆగష్టు :21(రిపబ్లిక్ న్యూస్ )**
రేణిగుంట పట్టణం లో జరిగిన గంగమ్మ జాతర లో గొడవ పడిన వేణుగోపాల పురం కి జ్యోతి నగర్ కి చెందినా 1) పల్లం మదన్, 2) మేకల అశోక్, 3) కె.కార్తీక్ ఏ కె.హస్వంత్ ముని కుమార్, 4) కె.వంశీ, 5) సి.బాలకృష్ణ, 6) ఎన్.విమల్ వారు మరియు జ్యోతి నగర్ కి చెందినా 1) ఆర్.చంద్రశేఖర్ ఏ చందు, 2) ~ూ. జస్వంత్, 3)=.భానుప్రకాష్, 4 )ూ.హేమ కుమార్, 5) ఎ. దిలీప్, 6) =. నితీష్ ఏ నితీష్ కుమార్, 7). చైతన్య కుమార్ అను వారు గొడవలు పడి ఒకరికి ఒకరు పై ఒకరు పిర్యాదు చేసుకోవడం అయినది. అంతట రేణిగుంట పోలీస్ వారు ఇరువుపై కేసులు నమోదు చేసి ఈ దినం రిమాండ్ కి పంపడం అయినది. పోలీస్ వారి ఎచ్చరిక : ప్రజాశాంతి, ప్రజా భద్రతకు భంగం కలిగించే విధంగా వ్యక్తిగత గొడవలు, కొట్లాటలు, దాడులు, బెదిరింపులకు పాల్పడే వారిపై రేణిగుంట పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటారు.చిన్నచిన్న వ్యక్తిగత వివాదాలను పెద్దవిగా చేసుకుని బహిరంగ ప్రదేశాల్లో పరస్పరం కొట్లాడుకోవడం, ఇతరులను రెచ్చగొట్టడం, అసభ్య పదజాలంతో దూషించడం, బెదిరింపులకు పాల్పడటం వంటి చర్యల వల్ల ప్రజలకు ఇబ్బందులు కలగడంతో పాటు శాంతిభద్రతలకు విఘాతం కలిగే అవకాశం ఉంది.ఇలాంటి చర్యలకు పాల్పడే వ్యక్తులను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని పోలీసులు హెచ్చరిస్తున్నారు. వివాదాలు ఉన్న పక్షంలో చట్టాన్ని చేతుల్లోకి తీసుకోకుండా పోలీసులను ఆశ్రయించి సమస్యను చట్టపరంగా పరిష్కరించుకోవాలని సూచించారు.ప్రజాశాంతికి భంగం కలిగించే విధంగా ఎవరైనా కొట్లాటలకు పాల్పడినా, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడినా, వారి మీద చట్ట ప్రకారం కేసులు నమోదు చేసి, అవసరమైన కఠిన చర్యలు తీసుకుంటామని రేణిగుంట పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ జయచంద్ర హెచ్చరించారు.ప్రజలు కూడా ఇటువంటి ఘటనలు జరిగినప్పుడు వెంటనే పోలీసులకు సమాచారం అందించి శాంతిభద్రతల పరిరక్షణకు సహకరించాలని కోరారు

## అల్మాయిపేట్ గ్రామంలో బీఆర్ఎస్ యువ నాయకుడు బంటు అఖిల్ పెళ్లిరోజు వేడుకలు







**ఆందోల్ ప్రతినిధి ఆగస్టు 21 ( రిపబ్లిక్ న్యూస్ )**
ఆందోల్ మండలం అల్మాయిపేట్ గ్రామంలో బంటు అఖిల్ సంతు పెళ్లి రోజు సందర్భంగా గ్రామ మాజీ సర్పంచ్ బుడ్డోల్ల రవిశంకర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా బుడ్డోల్ల రవిశంకర్ మాట్లాడుతూ నిండు నూరేళ్లు కుటుంబ సమేతంగా ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో మరెన్నో పెళ్లి రోజులు జరుపుకోవాలని ఆకాంక్షించారు అదేవిధంగా గ్రామంలో పెద్దలు చిన్నలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ యొక్క కార్యక్రమాన్ని విజయవంతం చేశారు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు గుండెగల వీరేశం వసంత్ నాయకులు నవీన్ చాకలి ఎల్లయ్య పెద్ద గొల్ల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు

# ప్రజా శాంతి, ప్రజా భద్రత, శాంతిభద్రతల పరిరక్షణ దృష్ట్యా కో ఆర్డినేషన్ మీటింగ్




**నంద్యాల క్రైం, ఆగస్టు 21, (రిపబ్లిక్ న్యూస్):** నంద్యాల సబ్–డివిజన్ పరిధిలో నిర్వహించబడుతున్న అన్ని లైసెన్సు కలిగిన బార్లు, బార్, రెస్టారెంట్లు, రిటైల్ వైన్ షాపులు, ఐఎంఎఫ్ఎల్ రిటైల్ అవుట్‌లెట్ల యజమానులు, లైసెన్సుదారులు, ఇన్‌చార్జ్ వ్యక్తులకు ప్రజా శాంతి, ప్రజా భద్రత, శాంతిభద్రతల పరిరక్షణ దృష్ట్యా కో ఆర్డినేషన్ మీటింగ్ ను నంద్యాల 2వ పట్టణ పోలీస్ స్టేషన్ లో ఈ శుక్రవారం ఏఎస్పీ నంద్యాల నిర్వహించడమైనది.

# ఓర్వకల్లు మండలం శకునాల గ్రామంలో గంధం పుల్లయ్య గుండెపోటుతోమృతి..

### ఐదు మంది పిల్లలు కుటుంబానికి దాతల సాయం కోసం ఎదురుచూపు



**ఓర్వకల్లు ప్రతినిధి,ఆగస్టు 20(రిపబ్లిక్ న్యూస్)**

కర్నూలు జిల్లా ఓర్వకల్లు మండలం శకునాల గ్రామానికి చెందిన గంధం పుల్లయ్య మృతి చెందడంతో ఆయన కుటుంబం ఆర్థిక ఇబ్బందుల్లో పడింది. మృతుడికి ఐదు మంది పిల్లలు ఉండటంతో కుటుంబ పోషణ భారంగా మారింది. దీంతో దాతలు ముందుకొచ్చి ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని కుటుంబ సభ్యులు విజ్ఞప్తి చేస్తున్నారు.పుల్లయ్య కుటుంబానికి ఇప్పటికే పలువురు దాతలు తమ వంతు ఆర్థిక సహాయం అందించినట్లు కుటుంబ సభ్యులు తెలియజేశారు. టీడీపీ నాయకుడు ఈ హరినాథ్ గౌడ్ రూ.10 వేల ఆర్థిక సహాయం అందించారు. పదో తరగతి విద్యార్థులు కూడా తమ వంతుగా రూ.20 వేల సహాయం అందించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.అదేవిధంగా గంధంపుల్లయ్య ఫ్రెండ్ కూడా రూ.10 వేల ఆర్థిక సహాయం అందించగా, గోరెన్ కంపెనీ ఉద్యోగులు రూ.30 వేల సహాయం చేసినట్లు తెలిపారు. తమకు అండగా నిలిచి ఆర్థిక సహాయం అందించిన ప్రతి ఒక్కరికీ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.అలాగే ఏపీ/ఎన్‌కో కంపెనీ కాంట్రాక్ట్, స్టేనో తదితర విభాగాల నుంచి రావాల్సిన సహాయ నిధులు ఉంటే ఇప్పించి కుటుంబాన్ని ఆదుకోవాలని కోరుతున్నారు. ఐదు మంది పిల్లలు భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని దాతలు, స్వచ్ఛంద సంస్థలు ముందుకొచ్చి తమకు తోచినంత సాయం అందించాలని కుటుంబ సభ్యులు విజ్ఞప్తి చేస్తున్నారు.సోలార్ కంపెనీ, గ్రీన్ కో కంపెనీ, రిలయన్స్ కంపెనీ వాళ్ళు కూడా ఆ కుటుంబానికి సహాయం చేయగలరని వేడుకుంటున్నానుఐదు మంది పిల్లలను దృష్టిలో పెట్టుకొని ప్రతి ఒక్కరు సహాయం చేయగలరని వేడుకుంటున్నా కుటుంబ సభ్యులుప్రతి ఒక్కరు మాకు సహాయం చేయగలరని వేడుకుంటున్నాను

# నూతన చేయూత పింఛన్ల కొరకు లబ్ధిదారు దరఖాస్తులు చేసుకోవాలి.

### చివరి తేదీ:31.08.2026 - జిల్లా కలెక్టర్ ప్రతిమ సింగ్




**మెదక్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 21 ( రిపబ్లిక్ న్యూస్ )**

చేయత పింఛన్ల దరఖాస్తుల సమస్యల పరిష్కారం కోసం హెల్ప్ డెస్క్ ఏర్పాటు 8008556112 చేయూత పెన్షన్లు హెల్ప్ డెస్క్ నెంబర్ఈనెల 26వ తేదీన దివ్యాంగులకు ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి జి జి ఎచ్ లో ప్రత్యేక యు. డి .ఐ .డి శిబిరంనూతన చేయూత పింఛన్ల దరఖాస్తులు మండల మరియు గ్రామపంచాయతీ కార్యాలయాల్లో స్వీకరించబడుతున్నాయి నూతన చేయూత పింఛన్ల దరఖాస్తుల కోసం జిల్లా యంత్రాంగం సహాయకారిణిగా పనిచేస్తుంది.చేయూత పింఛన్ల దరఖాస్తుల పరిష్కారం కోసం కలెక్టరేట్ కార్యాలయంలో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసినట్లు, అలాగే ఈనెల 26వ తేదీన దివ్యాంగుల కొరకు ప్రత్యేక యు డి ఐ డి శిబిరం నిర్వహిస్తున్నట్లు చేయూత పింఛన్ల దరఖాస్తులు మండల మరియు గ్రామపంచాయతీ కార్యాలయాల్లో సమర్పించాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. చేయూత పింఛన్ల దరఖాస్తుల స్వీకరణ పై జిల్లా కలెక్టర్ ప్రతిమ సింగ్ మాట్లాడుతూ కొత్త చేయూత పింఛన్లు దరఖాస్తులు మండల మరియు గ్రామపంచాయతీ కార్యాలయాల్లో దరఖాస్తులు స్వీకరించబడుతున్నాయని , తెలిపారు. దరఖాస్తుల స్వీకరణలో ఏమైనా సమస్యలు ఉత్పన్నమైన ఎడల వెంటనే దరఖాస్తుదారులు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో గల హెల్ప్ డెస్క్ ను సంప్రదించాలన్నారు.8008556112 చేయూత పెన్షన్లు హెల్ప్ డెస్క్ నెంబర్ ను సంప్రదించాలన్నారు.ఇంకా ఎవరైనా దివ్యాంగులు యూ డి ఐ డి ధ్రువీకరణ పత్రం లేనియెడల వారు తక్షణమే మీసేవ సెంటర్లో దరఖాస్తు చేసుకున్న ఎడల ఆగస్టు 26వ తేదీన మెదక్ ప్రభుత్వ ఆసుపత్రిలో జి జి ఎచ్ లో ప్రత్యేక శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు ఇంకా మిగిలి ఉన్న వారు మీసేవ సెంటర్లో దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ తెలిపారు.పింఛన్ల కొరకు దరఖాస్తు చేసుకునే లబ్ధిదారులు ఏదైనా ధృవీకరణ పత్రం లేనియెడల వెంటనే సంబంధిత అధికారుల దగ్గరకు వెళ్లి తక్షణమే తీసుకునే విధంగా అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. ధ్రువీకరణ పత్రాలు తీసుకునేటప్పుడు ఏదైనా సమస్యలు ఉత్పన్నమైతే వెంటనే కలెక్టరేట్లో ఉన్న హెల్ప్ డెస్క్ సహాయకారిణిగా పనిచేస్తుందని,సమస్య ఉన్నట్లయితేవెంటనే హెల్ప్ డెస్క్ ను సంప్రదించాలన్నారు. అర్హులైన వారు చేయూత పింఛన్ల కొరకు దరఖాస్తు చేసుకోవాలని వీరికి ప్రభుత్వ యంత్రాంగం సహాయకారిణిగా పనిచేస్తుందన్నారు. లబ్ధిదారుల చేసుకున్న దరఖాస్తులను సకాలంలో తీసుకొని వెంటనే ఆన్లైన్లో అప్లోడ్ చేయాలని సంబంధిత ఎంపీడీఓ లను కలెక్టర్ ఆదేశించారు.

# దళిత గ్రామాల్లో మౌలిక వసతులు కల్పించాలని,

### 24న కలెక్టరేట్ వద్ద ధర్నాను జయప్రదం చేయండి -కార్మికసంఘాల డిమాండ్.

**రైల్వే కోడూరు ఆగస్టు 21 రిపబ్లిక్ న్యూస్.**

చిట్వేల్ మండలంలో ని పలు దళిత గ్రామాలలో మౌలికవసతుల లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కూటమి ప్రభుత్వం భూ పంపిణీ,వసతి గృహాలు ,ఇండ్ల స్థలాలు,స్మశానాలు,పెన్షన్లు మంజూరు చేయాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా నాయకులు ఓబిలి పెంచలయ్య ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం రాష్ట్ర కమిటి సభ్యులు పందికాళ్ళ మణి కార్మికులకు, కామ్రేడ్ లకు పిలుపునిచ్చారు,శుక్రవారం ఈనెల 24వ తేదీ జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద జరిగే ధర్నాను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు, స్థానిక మండల రెవెన్యూ కార్యాలయం ఆవరణంలో ధర్నాకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు,ఈ సందర్భంగా మణి పెంచలయ్య మాట్లాడుతూసామాజిక శంఖారావంలో భాగంగా దళిత గ్రామాలలో మౌలిక వసతులు, స్మశానాలు,దారులు, వసతి గృహాలు, ఇళ్ల స్థలాలు, పెన్షన్లు,వీధిలైట్లు, తదితర సమస్యలను పరిష్కరించాలని



కోరారు, గత 14 సంవత్సరాల నుంచి నిరుపేదలకు భూ పంపిణీ కి నోచుకోలేదన్నారు ప్రభుత్వ భూములు వేల ఎకరాలు ఉన్న పేదవాడికి ఒక సెంటు భూపంపిణీ పాలకవర్గాలు అమలు చేయలేదన్నారు

ఉపాధి హామీ చట్టం పనులు పాత పద్ధతిలోనే అమలు చేయాలని కోరారు. దళిత గ్రామాలలో వీధిలైట్లు సిమెంట్ రోడ్లు డ్రైనేజీ మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ చట్టాన్ని అమలు చేసి ఎస్సీ కార్పొరేషన్ ద్వారా రుణాలు ఇవ్వాలన్నారు, బ్యాక్లాగ్ పోస్టులు భర్తీ చేయాలి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్టడీ సర్కిల్ సెంటర్లను పునరుద్ధరించాలన్నారు, దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించేందుకు రాజ్యాంగం సవరణ చేయాలన్నారు

డప్పు కళాకారులకు వితంతువులకు వికలాంగులు వృద్ధాప్య తదితర పెన్షన్లు అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు, రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని కోరారు, చేతివృత్తిదారులందరికీ పింఛన్లు మంజూరు చేయాలని, డిమాండ్ల సాధనకై ఈనెల 24వ తేదీ జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద జరిగే ధర్నాచేయడం జరుగుతుందన్నారు,ఈ కార్యక్రమంలో సిఐటియు సమన్వయ కమిటీ కన్వీనర్ యదురూరి సుజాత రైతుసంఘం మండల కార్యదర్శి కటారి శంకరయ్య మండల కమిటీ సభ్యుడు నరసింహ ఆచారి కొత్తపల్లి గ్రామ దళితులు ఒలిమి నాగయ్య సట్టి శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

# కర్నూలు జిల్లా రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్‌కు నూతన కార్యవర్గం

### ఏపీఆర్ఎస్ఏ జిల్లా ఎన్నికల్లో ఏకగ్రీవంగా ఎన్నికైన సభ్యులు.. అధ్యక్షుడిగా వి. గిరికుమార్ రెడ్డి




**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఆగస్టు 21)**

కర్నూలు జిల్లా రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ (ఏపీఆర్ఎస్ఏ) నూతన కార్యవర్గ ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగాయి. ఏపీఆర్ఎస్ఏ రాష్ట్ర అధ్యక్షులు బొప్పరాజు వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు, ప్రస్తుత కార్యవర్గం పదవీకాలం పూర్తికావడంతో ఎన్నికల షెడ్యూల్ ప్రకారం ఎన్నికల ప్రక్రియ నిర్వహించారు.ఈ ఎన్నికల్లో అధ్యక్షుడిగా ఎమ్మిగనూరు డిప్యూటీ తహసీల్దార్ వి. గిరికుమార్ రెడ్డి, అసోసియేట్ అధ్యక్షుడిగా కర్నూలు అర్బన్ తహసీల్దార్ డి. రవి కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఉపాధ్యక్షులుగా గూడూరు డిప్యూటీ తహసీల్దార్ ఎం. లోకేశ్వర రెడ్డి, కర్నూలు డీఎస్ఓ కార్యాలయానికి చెందిన డిప్యూటీ తహసీల్దార్ కె. శివమ్మ, హొళగుంద డిప్యూటీ తహసీల్దార్ డి. నిజాముద్దీన్, చిప్పగిరి డిప్యూటీ తహసీల్దార్ కె. సాయి వీనిత యాదవ్ ఎన్నికయ్యారు.సెక్రటరీగా ఎన్‌హెచ్ అమరావతి, కర్నూలుకు చెందిన డిప్యూటీ తహసీల్దార్ ఎం. వెంకట రాజు, ఆర్గనైజేషన్ సెక్రటరీగా కర్నూలు కలెక్టరేట్ సీనియర్ అసిస్టెంట్ సి. జగదీశ్వర రావు, స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెక్రటరీగా కర్నూలు కలెక్టరేట్ సీనియర్ అసిస్టెంట్ ఆర్. దినోజ్ కుమార్ రాజశేఖరాన్ ఎన్నికయ్యారు.జాయింట్ సెక్రటరీలుగా ఆదోని ఎంఎల్ఎస్ పాయింట్ డిప్యూటీ తహసీల్దార్ బి. భీమేష్, కల్లూరు ఓఎస్ ఎస్. నూర్ అహమ్మద్, పత్తికొండ ఎన్నికల విభాగం సీనియర్ అసిస్టెంట్ వి. వీరేష్, కర్నూలు డీఎస్ఓ కార్యాలయ డిప్యూటీ తహసీల్దార్ బి.ఎల్. కృష్ణవేణి ఎన్నికయ్యారు.ట్రెజరర్‌గా కర్నూలు ఆర్డీఓ కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ ఎం.వి. సునీల్ కుమార్ ఎన్నికయ్యారు.ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులుగా మద్దికేరకు చెందిన ఎంఆర్ఐ టి. రాందాసు, నందవరం డిప్యూటీ తహసీల్దార్ కె. శేషిశేఖర్ రావు, కర్నూలు ఎస్‌డీసీహెచ్ఎన్ఎస్ఎస్ యూనిట్1 డిప్యూటీ తహసీల్దార్ కె. రఘునాథ్, కర్నూలు ఆర్డీఓ కార్యాలయానికి చెందిన డీఏఓ ఐ. వేణుగోప్ప రావు ఎన్నికయ్యారు.ఎన్నికల అధికారిగా కర్నూలుఅనంతపురం రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ అధ్యక్షులు ఆర్.ఎన్. దివాకర్ రావు వ్యవహరించారు. నూతన కార్యవర్గం రెవెన్యూ ఉద్యోగుల సమస్యల పరిష్కారం, సంక్షేమం కోసం సమన్వయంతో పనిచేస్తుందని అసోసియేషన్ సభ్యులు తెలిపారు.

# గోరంట్లలో నూతన ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ శాఖ ప్రారంభం

### గ్రామీణ ప్రజలకు బ్యాంకింగ్ సేవలు మరింత చేరువ

### రైతులు, చిన్న వ్యాపారులు ఆర్థిక సేవలను సద్వినియోగం చేసుకోవాలి

### : జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్




**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఆగస్టు 21)**

కోడుమూరు మండలం గోరంట్ల గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ శాఖను జిల్లా జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ ప్రారంభించారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు బ్యాంకింగ్ సేవలను మరింత చేరువ చేయాలనే ఉద్దేశంతో ఈ శాఖను ఏర్పాటు చేశారు.డిపార్ట్మెంట్ ఆఫ్ ఫైనాన్షియల్ సర్వీసెస్ మార్గదర్శకాల మేరకు 5,000కు పైగా జనాభా కలిగిన గ్రామ పంచాయతీలలో బ్యాంకింగ్ సేవలను అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యంతో గోరంట్లలో నూతన శాఖను ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ మాట్లాడుతూ, 5,000కు పైగా జనాభా ఉన్న గ్రామ పంచాయతీలలో బ్యాంకు శాఖలను ఏర్పాటు చేయాలనే కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాలు ఉన్నాయని తెలిపారు. గ్రామీణ ప్రజలకు బ్యాంకింగ్ సేవలను మరింత చేరువ చేయడంలో భాగంగా గోరంట్లలో నూతన శాఖను ఏర్పాటు చేసిన ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్‌ను అభినందించారు. గ్రామ ప్రజలు బ్యాంకు అందించే సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ పి. మోహన్ మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో బ్యాంకింగ్ సేవలు అందుబాటులోకి రావడం ప్రజలకు ఎంతో ప్రయోజనకరమని అన్నారు. ముఖ్యంగా రైతులు, చిన్న వ్యాపారులు, స్వయం ఉపాధి పొందుతున్న వారు బ్యాంకు రుణాలు, ఇతర ఆర్థిక సేవలను వినియోగించుకోవాలని కోరారు.ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ రీజినల్ మేనేజర్ సంజయ్ కుమార్ ఝా మాట్లాడుతూ, ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో ఒకటైన ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్‌కు కర్నూలు జిల్లాలో గోరంట్ల శాఖతో కలిపి మొత్తం ఆరు శాఖలు అందుబాటులోకి వచ్చినట్లు తెలిపారు. గ్రామీణ ప్రజల అవసరాలకు అనుగుణంగా పంట రుణాలు, బంగారు రుణాలు, వ్యవసాయ అనుబంధ రంగాలకు రుణాలు తదితర సేవలను విస్తృతంగా అందించేందుకు కృషి చేస్తామని చెప్పారు.

గోరంట్లలో ప్రారంభమైన ఈ నూతన శాఖ ద్వారా గ్రామంతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలకు బ్యాంకింగ్ సేవలు మరింత సులభంగా, వేగంగా అందుబాటులోకి రానున్నాయి.కార్యక్రమంలో జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ పి. మోహన్, రీజినల్ మేనేజర్ సంజయ్ కుమార్ ఝా, గ్రామ సర్పంచు బాలకృష్ణ, బ్రాంచ్ మేనేజర్ రాజశేఖర్, బ్యాంకు అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, గోరంట్ల గ్రామస్తులు పాల్గొన్నారు.

# బహుజన్ సమాజ్ పార్టీ మెదక్ పార్లమెంట్ ముఖ్య కార్యకర్తల సమావేశం






**హైదరాబాద్, ఆగస్టు 21, ( రిపబ్లిక్ న్యూస్ )**

జై భీమ్ మహనీయల. ఆశయాలను స్మరించుకుంటూ వారి యొక్క లక్ష్యాల ,కోసం పోరాడుతున్నటువంటి, పార్టీ బహుజన్ సమాజ్. నాడు మెదక్ పార్లమెంట్ ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని. సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం తెల్లాపూర్ డివిజన్. విద్యుత్ నగర్ కమ్యూనిటీ హాల్లో. నిర్వహించడం జరిగింది యొక్క సమావేశానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర అధ్యక్షులు, గౌరవనీయులు బడంగ్పేట్ డిప్యూటీ మాజీ మేయర్ శ్రీ ఇబ్రహీం శేఖర్ గారు విశిష్ట అతిథులుగా బోడపట్ల ఈశ్వర్ గారు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, చీఫ్ జోన్ 3 ఇంచార్జి. .. రాష్ట్ర కార్యదర్శి లింగంపల్లి యాదగిరి గారు. మెదక్ పార్లమెంట్ ఇన్చార్జిలు ప్రేమ్ కుమార్, మోహన్, బాబు, గార్లు హాజరుకోవడం జరిగింది ఈ యొక్క ముఖ్య కార్యకర్తల సమావేశం లో గౌరవ రాష్ట్ర అధ్యక్షులు కార్యకర్తలను ఉద్దేశించి పార్టీఅ అభివృద్ధికై దిశ నిర్దేశం చేయడం జరిగింది . మీ యొక్క కార్యాక్రమానికి పటాన్చెరువు నియోజకవర్గం, మరియు సంగారెడ్డి నియోజకవర్గం, నర్సాపూర్ ,మెదక్, సిద్దిపేట జిల్లా, అధ్యక్ష ,కార్యదర్శులు అసెంబ్లీ ,అధ్యక్ష ,కార్యదర్శులు, , సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు గొల్ల సతీష్, గారు. సిద్దిపేట జిల్లా అధ్యక్షులు ఉమేష్ గారు , మెదక్ జిల్లా అధ్యక్షులు ఎర్ర శంకర్ గారు , చెరువు నియోజకవర్గ అధ్యక్ష ఇంచార్జిలు, శ్రీశైలం, వినయ్ కుమార్, నర్సింగ్ రావు, ప్రశాంత్ కుమార్ సుదర్శన్ , సంగారెడ్డి అసెంబ్లీ, శ్రీధర్ ,కృష్ణ ,డేవిడ్, జిల్లా,ప్రధాన కార్యదర్శి ,,అశోక్, తెల్లాపూర్ డివిజన్ అధ్యక్షులు నరసింహ, పలు సెక్టార్ కమిటీ నాయకులు కార్యకర్తలు హాజరైనటువంటి ఈ సమావేశంలో పార్టీ భవిష్యత్తు కార్య చరణకై పలు తీర్మానాలు చేయడం జరిగింది .

# ఇందిరమ్మ ఇళ్ల అక్రమాలపై ప్రశ్నించిన జనసేన నాయకుల అక్రమ అరెస్టులు

## మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి పర్యటన సందర్భంగా జనసేన నాయకుల నిరసన





**రాయికల్ మండలం ఆగస్టు 21( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల జిల్లా కేంద్రం లో ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలులో జరుగుతున్న అవకతవకలు, ప్రజా సమస్యలపై ప్రశ్నించిన జనసేన నాయకులను పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడాన్ని జనసేన నాయకులు తీవ్రంగా ఖండించారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి జగిత్యాల పర్యటన సందర్భంగా లిజగిత్యాల జిల్లా నాయకులు బెక్కం జనార్ధన్ ఆధ్వర్యంలో జగిత్యాల జనసేన పార్టీ నాయకులు కార్యాకర్తలు నిరసన చేపట్టారు. ఈ నిరసన కార్యక్రమంలో జనసేన పార్టీ తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి చల్లా శివారెడ్డి పాల్గొన్నారు.
అధికార ప్రతినిధి చల్లా శివారెడ్డి మాట్లాడుతూ
ప్రజా సమస్యలపై ప్రశ్నించే గొంతులను పోలీసు బలగాలతో అణచివేయాలని చూడటం ప్రజాస్వామ్యాన్ని పరిహాసం చేయడమేనన్నారు. జగిత్యాలలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పేరుతో జరుగుతున్న అవకతవకలపై ప్రశ్నించినందుకే తమను, తమ నాయకులను అరెస్టు చేయడం ఏమిటని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.
ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలులో పూర్తి పారదర్శకత పాటించాలని, మౌలిక సదుపాయాలు కల్పించాలి అర్హులైన ప్రతి పేద



కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. మంత్రి స్వయంగా క్షేత్రస్థాయిలో పర్యటిస్తున్న సమయంలో ప్రజల సమస్యలను వినాల్సింది పోయి ప్రశ్నించే నాయకులను అరెస్టు చేయడం ప్రజాస్వామ్య హక్కులను హరించడమేనని విమర్శించారు.
ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ ప్రాంతానికి సమీపంలో డంపింగ్ యార్డ్ ఉండటంతో అక్కడ నివసించే పేద కుటుంబాల ఆరోగ్యం, పారిశుధ్యం, పర్యావరణంపై తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. "పేదలకు ఇళ్లు నిర్మించి, పక్కనే చెత్త కుప్పలు ఉంటే వారికి సురక్షితమైన జీవనం ఎలా సాధ్యం?" అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.
ఈ సందర్భంగా బెక్కం జనార్దన్ మాట్లాడుతూ ప్రజా సమస్యలను ప్రశ్నించడం తమ బాధ్యత అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకంలో ఏవైనా అవకతవకలు జరిగి ఉంటే సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. అధికారులను వివరణ అడగడానికి వచ్చిన తమపై అక్రమ అరెస్టులు చేసి ప్రజాస్వామ్యాన్ని అణచివేయడం సరికాదన్నారు.
జగిత్యాల పట్టణంలో అనేక ప్రజా సమస్యలు పరిష్కారం కోసం ఎదురుచూస్తున్నాయని, డంపింగ్ యార్డ్ సమస్య, రోడ్ల సమస్యలు, మౌలిక వసతుల కొరత వంటి సమస్యలపై ప్రభుత్వం దృష్టి సారించాలని జనార్దన్ డిమాండ్ చేశారు. జగిత్యాల పట్టణం ఆశించిన స్థాయిలో అభివృద్ధికి నోచుకోలేదని ఆయన పేర్కొన్నారు.
ప్రజా సమస్యల పరిష్కారం కోసం జనసేన పార్టీ నిరంతరం ప్రజల పక్షాన పోరాడుతుందని, అక్రమ అరెస్టులతో తమ పోరాటాన్ని అడ్డుకోలేరని నాయకులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల నియోజకవర్గ నాయకులు బొల్లి రాము, బొల్లి లక్ష్మణ్ గట్ల శ్రీకర్, గాజుల సంకీర్తన్, ఠాకూర్ కిరణ్‌సింగ్, బొల్లి లక్ష్మణ్, బెక్కం ప్రవీణ్, ఎడమల జైపాల్‌రెడ్డి, బత్తిని బాబుగౌడ్ కనికుట్ల నరేష్, తీట్ల రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆధ్యాత్మికతతో విద్యార్థుల్లో సత్ప్రవర్తనకు రాయికల్ విజ్‌డమ్ స్కూల్‌లో శ్రీరామ హృదయ కలశ పూజ, శ్రీ వరలక్ష్మీ వ్రతం...

## విజ్‌డమ్ విద్యాసంస్థ అధినేత ఎద్దండి ముత్యంపు రాజురెడ్డి...

**రాయికల్ మండలం ఆగస్టు,21( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల జిల్లా రాయికల్‌లోని విజ్‌డమ్ హైస్కూల్‌లో శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామివారి సప్తతి తిరునక్షత్ర శ్రీరామ హృదయ కలశ యాత్ర, వరలక్ష్మి మహావ్రతం కార్యక్రమాలు విజ్‌డమ్ విద్యసంస్థ అధినేత జీయర్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ జిల్లా బాధ్యులు ఎద్దండి నివేదిత – ముత్యంపు రాజురెడ్డి ఆదర్శ దంపతులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్లో ఆధ్యాత్మిక చింతన, సత్ప్రవర్తన, దేశభక్తి పెంపొందించడంతో పాటు ఆచార్యులు, పెద్దలను గౌరవించే సంస్కారం అలవడాలని, ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని, సమృద్ధిగా వర్షాలు కురవాలని, ధర్మబద్ధమైన కోరికలు నెరవేరాలని కొనసాగుతున్న శ్రీరామ హృదయ కలశ యాత్ర పాఠశాలకు తీసుకవచ్చే భాగ్యం కలగడం అదృష్టమని అన్నారు. మొబైల్ అడిక్షన్, తల్లిదండ్రుల అతిగారాబం చిన్న వయసు నుండి జల్సాలకు అలవాటు కావడం వంటి






సమస్యలు ప్రస్తుత హై స్కూల్ పిల్లలలో ఎక్కువగా కనిపిస్తున్నాయన్నారు. ప్రతిరోజు పోషకుల ప్రత్యక్ష పర్యవేక్షణతో పాటు ఆధ్యాత్మికతతోనే విద్యార్థుల్లో మంచి ఆలోచనలు, సత్ప్రవర్తన, బాధ్యతాయుతంగా నడుచుకోవడం వలన దేశభక్తి పెంపొందించి ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దవచ్చని పేర్కొన్నారు.
అనంతరం విద్యార్థులచే ప్రత్యేక ప్రతిజ్ఞ చేయించి, కలశానికి భక్తిశ్రద్ధలతో అక్షింతలు సమర్పించారు. ఈ కార్యక్రమానికి ముందు విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కలిసి శ్రీ వరలక్ష్మీ వ్రతాన్ని సామూహికంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో వికాస తరంగిణి బాధ్యులు వేల్పుల స్వామి యాదవ్, అంబల్ల శివ, మరింగంటి కళ్యాణాచార్యులు, లక్ష్మి, సరోజ, రాణి, శశి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని ఆచార్యులవారి, శ్రీవరలక్ష్మీ మాత, శ్రీరామచంద్రుని, అనుగ్రహ ప్రసాదం పొందారు.

# పాలిటెక్నిక్ విద్యార్థులకు శాపంగా మారిన జీవో నెం.97ను తక్షణమే రద్దు చేయాలి






## డిప్లొమా విద్య ప్రాధాన్యతను కాపాడాలి -పి డి ఎస్ యు డిమాండ్

**జహీరాబాద్ ప్రతినిధి ఆగస్టు 21( రిపబ్లిక్ న్యూస్)**
శుక్రవారం రోజున ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పి డి ఎస్ యు ఆధ్వర్యంలో స్కిల్ యూనివర్సిటీ పేరుతో రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన శక్తి స్కి జీవో నెం. 97ను తక్షణమే రద్దు చేయాలని పాలిటెక్నిక్ ను పాత పద్ధతులను కొనసాగించాలని రంజోల్ పాలిటెక్నిక్ కళాశాల నుండి జహీరాబాద్ ఆర్డిఓ కార్యాలయం వరకు దాదాపుగా 5 కిలోమీటర్ల మేరకు 1500 మంది విద్యార్థులతో ర్యాలీ నిర్వహించి అనంతరం ఆర్డిఓ ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించి ఆర్డీవో గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా పి డి ఎస్ యు డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు ఎండి ఇస్మాయిల్ ఈ గోపాల్ సంయుక్తంగా మాట్లాడుతూ...
తెలంగాణముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం తీసుకొచ్చిన శక్తి స్కీం, జీవో నెం. 97 కారణంగా తమ విద్యా భవిష్యత్తు తీవ్రంగా ప్రభావితమవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. పాలిటెక్నిక్
డిప్లొమా పూర్తి చేసిన తర్వాత ఇంజినీరింగ్‌లో ఉన్నత విద్య అభ్యసించాలనుకునే విద్యార్థులు, తాజా నిర్ణయాల వల్ల మళ్లీ ఇంటర్మీడియట్ చదవాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని తెలిపారు. దీనివల్ల తమ విలువైన మూడు సంవత్సరాల విద్యా కాలం వృథా అయ్యే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.
యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ పేరుతో డిప్లొమా కోర్సులను ఐటీఐలు, ఏటీసీలతో అనుసంధానం చేయడం వల్ల డిప్లొమా విద్య ప్రాధాన్యత, ప్రత్యేకత దెబ్బతింటుందని విద్యార్థులు అన్నారు. సాంకేతిక విద్యను బలోపేతం చేయాల్సిన ప్రభుత్వం, డిప్లొమా విద్యను సాధారణ శ్రామిక శిక్షణ స్థాయికి తీసుకెళ్లే విధంగా నిర్ణయాలు తీసుకోవడం సరికాదన్నారు.
అదేవిధంగా స్టేట్ బోర్డ్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ అండ్ ట్రైనింగ్ (సబీటెట్ ) స్వతంత్రతను దెబ్బతీసే విధంగా జీవో నెం. 97 విమర్శించారు. పాలిటెక్నిక్ విద్యకు ప్రత్యేక గుర్తింపు, సాంకేతిక విద్యా ప్రమాణాలు, విద్యార్థుల ఉన్నత విద్య అవకాశాలను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు.
పాలిటెక్నిక్ డిప్లొమా విద్య ప్రాధాన్యత, ప్రత్యేకతను కాపాడాలి.
డిప్లొమా విద్యను ఐటీఐలు, ఏటీసీలతో అనుసంధానం చేసే నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలి.
ఎస్ బి టీ ఇ టీ స్వతంత్రతను కాపాడాలి.
డిప్లొమా విద్యార్థులకు ఇంజినీరింగ్‌లో ఉన్నత విద్య అభ్యసించే అవకాశాలను ఎలాంటి ఆటంకాలు లేకుండా కొనసాగించాలి.
విద్యార్థుల భవిష్యత్తును ప్రభావితం చేసే నిర్ణయాలపై విద్యార్థి సంఘాలతో, సాంకేతిక విద్యా నిపుణులతో ప్రభుత్వం చర్చించాలి.
విద్యార్థుల భవిష్యత్తుతో ప్రభుత్వం చెలగాటమాడొద్దని, పాలిటెక్నిక్ విద్యార్థులకు న్యాయం చేయాలని పి డి ఎస్ యు డిమాండ్ చేసింది. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా పాలిటెక్నిక్ విద్యార్థులను ఐక్యం చేసి మరింత పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యు డివిజన్ నాయకులు క్రాంతి కుమార్ ,సలావుద్దీన్ ,సునీల్, కరణ్, ప్రసాద్ ,నీలావతి ,మా లక్ష్మి, అపర్ణ ,సరిత ,శైలు జశ్వంత్, వివేకానంద్ ,తులసిరాం ,కార్తీక్, అఖిల, శ్రీలత ,బిందుప్రియ, తదితరులు పాల్గొన్నారు

# అల్లీపూర్ లో చాయ్‌తో ఆత్మీయ పలకరింపు

## ప్రజల నోట ఒకే మాట మళ్లీ కేసీఆర్ రావాలి" మాజీ జిల్లా జడ్పీ చైర్పర్సన్ దావా వసంత సురేష్



**రాయికల్ మండలం ఆగస్టు,21( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల జిల్లా రాయికల్ మండలం అల్లిపూర్ గ్రామంలో జిల్లా తొలి జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్ గ్రామంలోని పార్టీ కార్యకర్తలు, స్థానిక ప్రజలతో కలిసి చాయ్ తాగుతూ ఆత్మీయంగా ముచ్చటించారు. గ్రామంలోని సమస్యలు, ప్రజల పరిస్థితులు, అభివృద్ధి అంశాలపై వారితో మాట్లాడారు.
ఈ సందర్భంగా కార్యకర్తలు, స్థానికులతో జరిగిన ఆత్మీయ సంభాషణలో రాజకీయాలపై చర్చ వచ్చినప్పుడు పలువురి నోట ఒకే అభిప్రాయం వినిపించిందని దావ వసంత సురేష్ తెలిపారు. "మళ్లీ కేసీఆర్ రావాలిడ కేసీఆర్ పాలనను మరోసారి చూడాలి" అంటూ ప్రజలు స్వచ్ఛందంగా తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారని అన్నారు. కేసీఆర్ హయాంలో గ్రామీణ ప్రాంతాల్లో జరిగిన అభివృద్ధి, రైతులు, పేదలు, మహిళలు, వృద్ధులు తదితర వర్గాలకు అందిన సంక్షేమ కార్యక్రమాలను ప్రజలు ఇప్పటికీ గుర్తు చేసుకుంటున్నారని ఆమె పేర్కొన్నారు. "ప్రజల మధ్యకు వెళ్లినప్పుడు నాయకుల గురించి ప్రజలే చెప్పే మాటే అసలైన తీర్పుకు సంకేతం. అల్లీపూర్‌లో చాయ్ తాగుతూ ప్రజలతో ముచ్చటిస్తుంటేడ వారి మాటల్లో మళ్లీ కేసీఆర్ రావాలనే ఆకాంక్ష స్పష్టంగా వినిపించింది. ఇది ఒక్క గ్రామం మాట కాదుడ యాపత్ తెలంగాణ ప్రజల మనసులో ఉన్న భావనకు ఇది ప్రతిబింబం" అని దావ వసంత సురేష్ అన్నారు. చాయ్ కప్పులో చర్చ మొదలైందిప్రజల నోట మాట బయటకొచ్చింది"మళ్లీ కేసీఆర్ రావాలి!" అని అన్నారు

# ఆదివాసి తోటి జాతి పివి టీజీలకు ప్రత్యేక ప్యాకేజీ కేటాయించాలి

## ఆదివాసి తోటి పి వి టి జి హక్కుల పోరాట సమితి..

## -రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కురుసంగ వేణు డిమాండ్...




**రాయికల్ మండలం ఆగస్టు,21( రిపబ్లిక్ న్యూస్)**
తరతరాల చరిత్రలు మారుతున్న ఎందరి నేతల తలరాతలు మారుతున్న ఆదివాసి తోటి జాతి పివిటి జిల్లా బ్రతుకు ఛాయాచిత్రం ఏమాత్రం మారలేదని ఎన్నో ఏళ్లుగా చిన్న ఇరుకైన గల్లీలో పందుల కంటే హీనమైన పరిస్థితిలో తమ జాతి బిడ్డలు జీవిస్తున్నారని ఈ సందర్భంగా వారు అన్నారు గుండె గుండె కార్యక్రమంలో భాగంగా పర్యటనకు విచ్చేసిన సందర్భంలో ఆదివాసి తోటి జాతి బ్రతుకు ఛాయాచిత్రాలను చూసి విలపించారు ఆదివాసి తోటి జాతి ప్రజలు నివసిస్తున్నారని ఈ ప్రజల సంక్షేమం ఇప్పటివరకు పట్టించుకున్న పాపాన పోలేదని ఆవేదన వెలిగించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ కాలంలో నివసించే ప్రతి ఒక్కరికి పక్కా 10 లక్షల రూపాయలతో గృహ నిర్మాణం మరియు అంతరించిపోతున్న జాతుల్లో ప్రథమ స్థానంలో నిలిచినందున మీరు ప్రతి కుటుంబాన్ని సంరక్షించడానికి యుద్ధ ప్రతిపాదించిన ఐదు లక్షల రూపాయలు కేటాయించాలని వారు అన్నారు పి వి టి సి హక్కుల్లో భాగంగా అంత్యోదయ కార్డులు కానీ వీరి వ్యక్తిగత అభివృద్ధికి గానీ పెద్దపీట వేసి నగరం నడిబొడ్డున అభివృద్ధి పరిచే ఆదర్శంగా నిలవాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కోరారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వారి కష్టాలను రాయాలంటే మరో మహాభారతమే అవుతుందని ఇది కన్నీటితో రాసిన చరిత్రనని అన్నారు ఈ కార్యక్రమంలో మడాభి మంజుల రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు బస్తీ నాయకులు సోయం గోవర్ధన్ మడావి ఆనంద్ ఆత్రం నర్సింగరావు మహిళలు కొడపల్ విజయలక్ష్మి మడవి సంధ్య యువత తదితరులు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా నాయకురాలు మంజుల గారిని గవర్నర్ గారిని కలిసిన సందర్భంలోని పురస్కరించి సన్మానించారు అందులో యువకుడైన తంతే కరాటే భాగంలో రాష్ట్ర సెక్రెటరీగా ఎన్నికైనందుకు వారిని సన్మానించారు

# హద్నూర్ పీఎస్, జహీరాబాద్ డీఎస్పీ కార్యాలయాల తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్





**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 21 ( రిపబ్లిక్ న్యూస్)**వార్షిక తనిఖీల్లో భాగంగా సంగారెడ్డి జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, ఐపీఎస్ శుక్రవారం హద్నూర్ పోలీస్ స్టేషన్, జహీరాబాద్ డీఎస్పీ కార్యాలయాలను తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్, కార్యాలయాల పరిశుభ్రత, రికార్డుల నిర్వహణను పరిశీలించారు. పెండింగ్ కేసులను త్వరగా పరిష్కరించి, నాణ్యమైన దర్యాప్తు చేపట్టాలని ఆదేశించారు. సీసీటీఎన్ఎస్-2.0, టీఎస్-కాప్, ఈ-సాక్ష్య తదితర సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగించాలని సూచించారు. క్రైమ్ ప్రోన్ ప్రాంతాల్లో బీట్, నిఘా పెంచాలని ఆదేశించారు. ఫిర్యాదుదారులతో మర్యాదగా వ్యవహరించి, వారి సమస్యలకు పరిష్కారం చూపాలని సూచించారు. జహీరాబాద్ సరిహద్దు ప్రాంతాల్లో అక్రమ రవాణాపై నిఘా కట్టుదిట్టం చేయాలని ఆదేశించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు బ్లాక్ స్పాట్లను గుర్తించి చర్యలు తీసుకోవాలని సూచించారు. విధుల్లో ప్రతిభ కనబరిచిన సిబ్బందిని ఎస్పీ అభినందించి రివార్డులు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ డీఎస్పీ సైదా నాయక్, సీఐలు హనుమంతు, రవి, ఎస్ఐలు పాల్గొన్నారు.

# శ్రీ మహాలక్ష్మి అమ్మవారి 6వ వార్షికోత్సవంలో పాల్గొన్న ముక్కా వరలక్ష్మి.







**రైల్వే కోడూరు ఆగస్టు 21 రిపబ్లిక్ న్యూస్.**
ఓబులువారిపల్లి మండలం శేషక్కగారిపల్లి గ్రామంలో శ్రీ మహాలక్ష్మి అమ్మవారి 6వ వార్షికోత్సవ వేడుకలు శుక్రవారం వరలక్ష్మి వ్రతం సందర్భంగా అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రైల్వే కోడూరు తెలుగు దేశం పార్టీ మహిళ నాయకురాలుముక్కా వరలక్ష్మి పాల్గొన్నారు ఆమె అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు, ఆలయ నిర్వాహకులు ఆమెకు పూలమాలతో శాలువా కప్పి ఘన స్వాగతం పలికారు. అమ్మవారి ఆశీస్సులు నియోజకవర్గ ప్రజలందరిపై ఉండాలని, ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ముక్కా వరలక్ష్మి ఆకాంక్షించారు. వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ఆలయంలో ప్రత్యేక పూజలు, భక్తి కార్యక్రమాలు నిర్వహించగా, గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలోకూటమి నాయకులు,ఆలయ నిర్వాహకులు, కార్యకర్తలు, మహిళలు, భక్తులు పాల్గొన్నారు.

# వందకోట్ల క్లబ్బులోకి డిసి మూవీ




టాలెంటెడ్ డైరెక్టర్ అరుణ్ మాథేశ్వరన్ దర్శకత్వంలో, ప్రముఖ దర్శకుడు లోకేష్ కనగరాజ్ ప్రధాన పాత్రలో నటించిన 'డీసీ' సినిమా బాక్సాఫీస్ వద్ద సరికొత్త చరిత్ర సృష్టిస్తోంది. సన్ పిక్చర్స్ పతాకంపై కళానిధి మారన్ నిర్మించిన ఈ రొమాంటిక్ యాక్షన్ థ్రిల్లర్ చిత్రం, విడుదలైన మొదటి రోజు నుంచే ప్రేక్షకుల నుంచి అద్భుతమైన స్పందనను సొంతం చేసుకుంటూ దూసుకెళ్తోంది. విడుదలైన కొద్ది రోజుల్లోనే భారీ వసూళ్లతో ప్రపంచవ్యాప్తంగా బాక్సాఫీస్ రికార్డులను తిరగరాస్తున్న ఈ చిత్రం తాజాగా రూ. 100 కోట్ల క్లబ్‌లో చేరింది. దీంతో దర్శకుడిగా సత్తాచాటిన లోకీ నటుడిగా కూడా తన సత్తా ఏంటో నిరూపించుకున్నాడు.

శరత్ చంద్ర చటోపాధ్యాయ క్లాసిక్ నవల 'దేవదాస్' స్ఫూర్తితో, అరుణ్ మాథేశ్వరన్ తనదైన మాస్ అండ్ రా యాక్షన్ శైలిలో తెరకెక్కించిన ఈ చిత్రం టాలీవుడ్ మరియు కోలీవుడ్ సర్కిల్స్‌లో హాట్ టాపిక్‌గా మారింది. ఈ చిత్రంలో దేవదాస్ పాత్రలో లోకేష్ కనగరాజ్ తన తొలి నటనతోనే విమర్శకుల ప్రశంసలు అందుకోగా, చంద్ర పాత్రలో వామికా గబ్బి మరియు మరో ప్రధాన పాత్రలో సంజనా కృష్ణమూర్తి నటన సినిమాకే ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. ముఖ్యంగా రాక్ స్టార్ అనిరుధ్ రవిచందర్ అందించిన ఉత్కంఠభరితమైన నేపథ్య సంగీతం, ముకేష్ జి సినిమాటోగ్రఫీ, ప్రసన్న జి.కె ఎడిటింగ్ ఈ సినిమా స్థాయిని విపరీతంగా పెంచేశాయి.

# నటి షావుకారు జానకి మృతి

### వయోసంబంధ అస్వస్థతో కన్నుమూత
### షావుకారు సినిమాతో పేరు స్థిరం


'Sowcar' Janaki
(1931 - 2026)

తెలుగు చిత్రపరిశ్రమలో విషాదం చోటుచేసుకుంది. ప్రముఖ సీనియర్ నటి షావుకారు జానకి కన్నుమూశారు. వృద్ధాప్య సంబంధిత అనారోగ్య సమస్యల కారణంగా శుక్రవారం ఆమె మృతి చెందారు. షావుకారు జానకి ఇటీవల తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. కుటుంబసభ్యులు ఆమెను చెన్నైలోని కావేరి ఆస్పత్రికి తరలించారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ 94 ఏళ్ల వయసులో శుక్రవారం మధ్యాహ్నం 2 గంటల ప్రాంతంలో ఆమె తుది శ్వాస విడిచారు. షావుకారు జానకి మరణంపై నడిగర్ సంఘం అధ్యక్షుడు నాజర్ అధికారిక ప్రకటన విడుదల చేశారు. షావుకారు జానకి భౌతికకాయాన్ని శుక్రవారం సాయంత్రం 5 గంటలనుంచి తేనామ్‌పేట్‌లోని సెనోటాఫ్ రోడ్‌లో.. అభిమానులు, స్నేహితులు, చిత్ర పరిశ్రమకు చెందిన వారు నివాళులు అర్పించటం కోసం ఉంచుతామని తెలిపారు. టేకుమళ్ల జానకి 1931 డిసెంబర్ 12వ తేదీన తూర్పు గోదావరి జిల్లా రాజమండ్రిలో జన్మించారు. విజయవారి 'షావుకారు' సినిమాతో 1950లో జానకి సినీరంగ ప్రవేశం చేశారు. మొదటి సినిమా పేరునే తన ఇంటి పేరుగా మార్చుకున్నారు. 'షావుకారు' జానకిగా పాపులర్ అయ్యారు. జానకి తెలుగు, తమిళ, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో దాదాపు 380 చిత్రాలలో నటించారు. ఆమె చివరగా 2023లో వచ్చిన 'అన్నీ మంచి శకునములే' సినిమాలో కనిపించారు.

భారతీయ చలనచిత్ర పరిశ్రమ మరో గొప్ప దిగ్గజాన్ని కోల్పోయింది. నాలుగు తరాల ప్రేక్షకులను తన అద్భుతమైన అభినయంతో మంత్రముగ్ధులను చేసారు. వయోభారంతో పాటు శ్వాసకోశ సంబంధిత అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న ఆమెను కుటుంబ సభ్యులు కొద్ది రోజుల క్రితం చెన్నైలోని కావేరి ఆసుపత్రిలో చేర్పించారు. అక్కడ ఐసీయూలో వెంటిలేటర్‌పై చికిత్స పొందుతూ ఆమె పరిస్థితి విషమించడంతో శుక్రవారం మధ్యాహ్నం 1:59 గంటలకు కన్నుమూసినట్లు వైద్యులు వెల్లడించారు. ఆమె మరణవార్తతో తెలుగు, తమిళ, కన్నడ సినీ పరిశ్రమల్లో తీవ్ర విషాద ఛాయలు అలుముకున్నాయి. కేవలం నాయికగానే కాకుండా, క్యారెక్టర్ ఆర్టిస్టుగా, ప్రతినాయక ఛాయలున్న పాత్రల్లోనూ వైవిధ్యం చాటుకుని తనకంటూ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నారు. కళారంగానికి ఆమె అందించిన అమూల్యమైన సేవలను గుర్తించిన కేంద్ర ప్రభుత్వం 2022 సంవత్సరంలో దేశ అత్యున్నత పౌర పురస్కారాలలో ఒకటైన ప్రతిష్టాత్మక 'పద్మశ్రీ' అవార్డుతో ఆమెను ఘనంగా సత్కరించింది. ఆమె మృతి పట్ల పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు తీవ్ర సంతాపం వ్యక్తం చేస్తున్నారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ సోషల్ మీడియా వేదికగా నివాళులు అర్పిస్తున్నారు.

# ఇరుముడి ఎమోషనల్ డ్రామా




రవితేజ హీరోగా 'ఇరుముడి' అనే టైటిల్ ప్రకటించినప్పటి నుంచే ఈ సినిమాపై అంచనాలు నెలకొన్నాయి. ఆ అంచనాలకు తగ్గట్టుగానే ఇందులోని పాటలు, ట్రైలర్‌లో చూపించిన ఫ్యామిలీ ఎమోషన్, థ్రిల్లర్ ఎలిమెంట్స్ సినిమాపై అంచనాలను పెంచాయి. కచ్చితంగా రవితేజకి ఇది కమ్‌బ్యాక్ సినిమా అవుతుందని
అందరూ భావించారు. పీలేరు ప్రాంతంలో త్రినాథ్(రవితేజ) ఆటో నడుపుతూ, అరటిపళ్ల వ్యాపారం చేస్తూ కూతురు మణెమ్మ(నక్షత్ర), భార్య కావేరి(ప్రియా భవానీ శంకర్)తో ఆనందంగా జీవిస్తుంటాడు. ఆ ప్రాంతంలో అందరి ఆడపిల్లలని తన కూతురులానే చూస్తుంటాడు. తనకు మద్యం అలవాటు ఉంటుంది. కాకపోతే అయ్యప్ప స్వామి మాలలో ఉన్నప్పుడు మాత్రం మందు జోలికి వెళ్లడు. అదే ప్రాంతంలో పదో తరగతి చదువుతున్న ఓ విద్యార్థిని అనూహ్యంగా చనిపోతుంది. ఆ మరణం వెనుక ఉన్నది ఎవరు? ఈ చావు త్రినాథ్ కుటుంబాన్ని ఎలా ప్రభావితం చేసిందనేది మిగతా కథ. తెలుగులో చాలా క్రైమ్ థ్రిల్లర్స్ వచ్చాయి. కాకపోతే కుటుంబ, అయ్యప్ప మాల నేపథ్యంలో ఒక ఎమోషనల్ థ్రిల్లర్‌గా 'ఇరుముడి' ప్రత్యేకంగా కనిపిస్తుంది. సినిమా కథ ప్రారంభం ఓ స్కూల్లో టీచర్ సస్పెండ్ అవడంతో మొదలవుతుంది. ఆ తర్వాత కుటుంబం, మణెమ్మతో ఉన్న ఎమోషనల్ బాండింగ్‌ను ఎస్టాబ్లిష్ చేయడానికి కొంత సమయం పడుతుంది. ఎప్పుడైతే పదో తరగతి చదువుతున్న ఓ అమ్మాయి అనూహ్యంగా చనిపోతుందో, అక్కడి నుంచి కథలో ఉత్కంఠ పెరుగుతుంది. అది విరామానికి వచ్చేసరికి ప్రేక్షకుల్లో మరింత ఆసక్తి, ఎమోషన్ కలిగిస్తుంది. ఈ కథను దర్శకుడు హ్యాండిల్ చేసిన తీరు ఆకట్టుకుంటుంది. కథలో మంచి ట్విస్టులు రాసుకున్నారు. ఒక హార్ట్ టచింగ్ ఎమోషనల్ ఫ్యామిలీ డ్రామాగా కథను దర్శకుడు శివ నిర్వాణ నడిపించారు. అదే సమయంలో ఒక బలమైన సందేశం కూడా ఇచ్చారు. ఆ సందేశం కచ్చితంగా గుర్తుపెట్టుకుని పాటించదగ్గదిగా ఉంటుంది. రవితేజ తన మాస్ ఇమేజ్‌ను పక్కన పెట్టి పూర్తిగా ఎమోషనల్ క్యారెక్టర్‌లో నటించారు. త్రినాథ్ పాత్రలో ఆయన పెర్ఫార్మెన్స్ చాలా కొత్తగా ఉంటుంది. ఒకవైపు ఎమోషనల్ తండ్రిగా, మరోవైపు మద్యానికి బానిసైన వ్యక్తిగా, అయ్యప్ప మాల వేసుకున్న భక్తుడిగా, చివర్లో ఒక తండ్రిగా.. తన పాత్రలో చాలా వేరియేషన్స్ ఉన్నాయి. ఆ వేరియేషన్స్ అన్నింటినీ రవితేజ చాలా పరిణతితో కనబరిచారు. అలాగే మణెమ్మ పాత్రలో చేసిన బేబీ నక్షత్ర పాత్ర కూడా చాలా ఎమోషనల్‌గా ఉంటుంది. రవితేజ భార్య పాత్రలో కనిపించిన ప్రియా భవానీ శంకర్ పోషించిన కావేరి పాత్ర కూడా చాలా హుందాగా ఉంటుంది. ఆ పాత్ర ఈ సినిమాకు కావాల్సిన ఎమోషన్‌ను యాడ్ చేసింది. గురుస్వామి పాత్రలో చేసిన సాయికుమార్ పాత్ర ఆయనకు చాలా కొత్తగా, అదే సమయంలో ప్రభావవంతంగా ఉంటుంది. సెకండ్ హాఫ్‌లో ఆ పాత్రకు దర్శకుడు రాసుకున్న ఒక మలుపు కూడా కథకు బలాన్ని చేకూర్చింది. అలాగే అజయ్ ఘోష్ పాత్ర కూడా కావాల్సిన క్యూరియాసిటీని పెంచింది. మిగతా నటీనటులు పరిధి మేరకు కనిపించారు. పీలేరు ప్రాంతంలో తీసిన చిత్రమిది. అన్ని ఒరిజినల్ లొకేషన్స్ కావడంతో కథ నిజంగా అక్కడే జరుగుతున్నట్టుగా అనుభూతిని కలిగించింది. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మాణ విలువలు కథకు తగ్గట్టుగా ఉన్నాయి.

# హాయ్ చిత్రం ట్రైలర్ విడుదల



లేడీ సూపర్ స్టార్ నయనతార, టాలెంటెడ్ యంగ్ హీరో కవిన్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న రొమాంటిక్ డ్రామా మూవీ 'హాయ్'. ప్రముఖ గీత రచయిత విష్ణు ఎడవన్ చిత్రంతో దర్శకుడిగా పరిచయమవుతున్నారు. ఆగస్టు 28న ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా భారీ ఎత్తున థియేటర్లలో విడుదల కాబోతుండగా తాజాగా ట్రైలర్‌ను విడుదల చేసింది చిత్రయూనిట్. తమిళంతో పాటు తెలుగు ట్రైలర్‌ను వదిలింది. ఈ ట్రైలర్ ఫుల్ లవ్, ఫన్ మరియు ఎమోషన్స్‌తో ఆకట్టుకునేలా ఉంది. ప్రేమ వివాహాల కోసం ప్రయత్నించి విఫలమయ్యే సామాన్యుడిగా కవిన్ ఇందులో కనిపించగా, ఆయనకు దేవసేన పాత్రలో నటిస్తున్న నయనతార ఎదురుకావడం జరుగుతుంది. సంప్రదాయాలకు భిన్నంగా ఉండే ఒక స్వతంత్ర భావాలున్న మహిళగా నయనతార లుక్ చాలా ఆకర్షణీయంగా ఉంది. అనుకోని పరిస్థితుల నేపథ్యంలో వీరిద్దరికీ పెళ్లి జరగడం, ఆ తర్వాత వారి మధ్య జరిగే మనస్పర్థలు, భావోద్వేగాలు ఈ సినిమా ప్రధాన కథాంశంగా ట్రైలర్ ద్వారా తెలుస్తోంది. కవిన్, నయనతార ఆన్-స్క్రీన్ కెమిస్ట్రీ చాలా ఫ్రెష్‌గా ఉండి సినిమాపై అంచనాలను పెంచుతోంది. ఇక ఈ చిత్రంలో నయనతార, కవిన్‌లతో పాటు కే. భాగ్యరాజ్, ప్రభు, రాధికా శరత్‌కుమార్ వంటి దిగ్గజ నటీనటులు కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ఈ సినిమాకు జెన్ మార్టిన్ సంగీతం అందిస్తుండగా, రాజేష్ శుక్లా సినిమాటోగ్రఫీ బాధ్యతలు నిర్వర్తించారు. జి స్టూడియోస్ సౌత్, రౌడీ పిక్చర్స్ మరియు సెవెన్ స్క్రీన్ స్టూడియోస్ సంయుక్తంగా ఈ చిత్రాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మించాయి.




# 'స్పిరిట్'లో ప్రకాశ్ రాజ్ లేరు.. క్లారిటీ ఇచ్చిన నిర్మాత

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్, సంచలన దర్శకుడు సందీప్ రెడ్డి వంగా కాంబినేషన్‌లో రూపొందుతున్న 'స్పిరిట్' చిత్రం నుంచి ఒక కీలక అప్‌డేట్ వెలువడింది. ఈ సినిమాలో ప్రముఖ నటుడు ప్రకాశ్ రాజ్ నటించడం లేదని అధికారికంగా స్పష్టత వచ్చింది. చిత్ర నిర్మాత ప్రణయ్ వంగా స్వయంగా ఈ విషయాన్ని వెల్లడించారు.

ఈ చిత్రంలోని జైలర్ పాత్ర కోసం తొలుత ప్రకాశ్ రాజ్‌ను సంప్రదించినప్పటికీ, కొన్ని కారణాల వల్ల అది సాధ్యపడలేదని ఆయన స్పష్టం చేశారు. గత ఏడాది విడుదలైన టీజర్‌లో ప్రకాశ్ రాజ్ వాయిస్ ఓవర్ వినిపించడంతో ఆయన ఈ ప్రాజెక్టులో భాగమయ్యారని అందరూ భావించారు. అయితే, ఆ తర్వాత ఆయన ఈ సినిమా నుంచి తప్పుకున్నట్లు ప్రచారం జరిగింది. తాజాగా నిర్మాత చేసిన ప్రకటనతో ఆ వార్తలకు బలం చేకూరినట్లయింది.

మరోవైపు 'స్పిరిట్' చిత్రంలో మెగాస్టార్ చిరంజీవి అతిథి పాత్రలో కనిపించనున్నారంటూ వస్తున్న ఊహాగానాలకు కూడా ప్రణయ్ వంగా తెరదించారు. ఈ సినిమాలో చిరంజీవి ఎలాంటి క్యామియో చేయడం లేదని ఆయన తేల్చి చెప్పారు.

# ఆదిత్యరాయ్ మూవీలో భాగ్యశ్రీ భోర్సే వార్తలను తోసిపుచ్చిన టీ సీరిస్



టాలీవుడ్‌లో తన అందం, నటనతో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న యంగ్ హీరోయిన్ భాగ్యశ్రీ బోర్సేకు సంబంధించిన ఓ బాలీవుడ్ వార్త తాజాగా ఆసక్తికరంగా మారింది. బాలీవుడ్ స్టార్ హీరో ఆదిత్య రాయ్ కపూర్, దర్శకుడు మిలాప్ జవేరీ కాంబినేషన్‌లో తెరకెక్కనున్న భారీ యాక్షన్ లవ్‌స్టోరీలో భాగ్యశ్రీ హీరోయిన్‌గా ఎంపికైందంటూ గత కొద్దిరోజులుగా జోరుగా ప్రచారం జరిగింది. అయితే ఈ వార్తలపై తాజాగా బాలీవుడ్ నిర్మాణ సంస్థ టీ-సిరీస్ స్పందించింది. ఈ ప్రచారాన్ని టీ-సిరీస్ ప్రతినిధులు అధికారికంగా ఖండించారు. ఈ సినిమాలో భాగ్యశ్రీ బోర్సే కథానాయికగా నటిస్తోందన్న వార్తల్లో ఎలాంటి నిజం లేదని స్పష్టం చేశారు. సినిమాలో హీరోయిన్‌గా ఎవరు నటించబోతున్నారనే విషయాన్ని త్వరలోనే అధికారికంగా వెల్లడిస్తామని తెలిపారు. ఆదిత్య రాయ్ కపూర్, మిలాప్ జవేరీ కాంబినేషన్‌లో తెరకెక్కనున్న ఈ ప్రాజెక్ట్‌పై ప్రస్తుతం భారీ అంచనాలు ఉన్నాయి. ప్రేమ, యాక్షన్, ఎమోషన్స్ మేళవింపుతో ఈ చిత్రాన్ని రూపొందించనున్నట్లు దర్శకుడు మిలాప్ జవేరీ గతంలో వెల్లడించారు. ప్రేమకథలను తెరకెక్కించడంలో తనదైన శైలిని చూపించిన మిలాప్ జవేరీ.. 'మర్జావాన్', 'ఏక్ దివానే కీ దివానియత్' వంటి సినిమాలతో గుర్తింపు తెచ్చుకున్నారు. ఈసారి ఆదిత్య రాయ్ కపూర్‌తో మరింత ఇంటెన్స్ లవ్‌స్టోరీని తెరకెక్కించేందుకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. భాగ్యశ్రీ బోర్సేకు బాలీవుడ్ కొత్తేమీ కాదు. 'యారియాన్ 2', 'చందు ఛాంపియన్' వంటి చిత్రాల్లో చిన్న పాత్రల్లో కనిపించిన ఆమె.. హీరోయిన్‌గా మాత్రం ఇప్పటివరకు పెద్ద ప్రాజెక్ట్‌లో అవకాశం దక్కించుకోలేదు. ఆదిత్య రాయ్ కపూర్ సినిమా ద్వారా బాలీవుడ్‌లో హీరోయిన్‌గా గ్రాండ్ ఎంట్రీ ఇస్తుందంటూ వచ్చిన వార్తలు కూడా ఇప్పుడు అవాస్తవంగా తేలాయి. భాగ్యశ్రీ బోర్సే రవితేజ నటించిన 'మిస్టర్ బచ్చన్' సినిమాతో టాలీవుడ్‌లోకి హీరోయిన్‌గా అడుగుపెట్టింది. తొలి సినిమాతోనే తన గ్లామర్‌తో పాటు నటనతోనూ తెలుగు ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఆ తర్వాత వరుస అవకాశాలు ఆమె తలుపు తట్టాయి. దుల్కర్ సల్మాన్, రానా దగ్గుబాటి, సముద్రఖని కీలక పాత్రల్లో నటించిన తమిళ చిత్రం 'కాంత' లోనూ భాగ్యశ్రీ నటించింది.

## అన్నవరం బస్టాండ్‌లో మంత్రి మండిపల్లి ఆకస్మిక తనిఖీ



**కాకినాడ,ఆగస్టు 21 ( రిపబ్లిక్ న్యూస్ )**అన్నవరం ఆర్టీసీ బస్టాండ్‌ను మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా బస్టాండ్‌లో ప్రయాణికులతో మాట్లాడారు. స్త్రీ శక్తి ఉచిత బస్సు ప్రయాణ పథకంపై మహిళా ప్రయాణికుల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. స్త్రీ శక్తి పథకం అమలుపై మహిళా ప్రయాణికులు హర్షం వ్యక్తం చేశారు. సీఎం చంద్రబాబు నాయుడు సారథ్యంలో స్త్రీ శక్తి పథకం విజయవంతంగా అమలవుతోందని మహిళలు ప్రశంసలు కురిపించారు. అన్నవరం బస్టాండ్‌లో ప్రయాణికులకు అందుతున్న మౌలిక సదుపాయాలపైనా మంత్రి ఆరా తీశారు. ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా మెరుగైన సదుపాయాలు కల్పించాలని అధికారులకు మంత్రి సూచించారు. అనంతరం అన్నవరం ఆర్టీసీ క్యాంటీన్‌ను సందర్శించారు. ఆర్టీసీ డ్రైవర్లు, కండక్టర్లు, సిబ్బందితో కలిసి అల్పాహారం చేశారు. ఆర్టీసీ కార్మికులతో ఆత్మీయంగా మాట్లాడిన మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి.. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

## మత్స్యకారుల కోసం కొనసాగుతున్న గాలింపు

### గాలింపు చర్యలు నిరంతరంగా కొనసాగుతుంది: అచ్చన్న

**అమరావతి,ఆగస్టు 21 ( రిపబ్లిక్ న్యూస్ )**అంబేద్కర్ కోనసీమ జిల్లా ఓడలరేవు నుంచి 'ముత్యాలమ్మ' బోటులో ఆగస్టు 3న చేపల వేటకు వెళ్లిన ఏడుగురు మత్స్యకారులు సముద్రంలో గల్లంతైన సంగతి తెలిసిందే. ఒడిశాలోని పారాదీప్ తీరం వద్ద ఒక పసుపు రంగు బోటును అధికారులు గుర్తించారు. ఈ ఘటనపై తాజాగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు కీలక వ్యాఖ్యలు చేశారు. సముద్రంలో గల్లంతైన మత్స్యకారుల ఆచూకీ కోసం గాలింపు చర్యలు నిరంతరం కొనసాగుతున్నాయని ఆయన స్పష్టం చేశారు. మత్స్యకారులను సురక్షితంగా వెనక్కి తీసుకొచ్చే వరకు అన్ని మార్గాల్లోనూ సెర్చ్ ఆపరేషన్ ఆపే ప్రసక్తే లేదని ఆయన తేల్చిచెప్పారు. ఈ గాలింపు చర్యల కోసం ఏకంగా 5 నౌకలు, 2 డోర్నియర్ విమానాలు, ఒక ప్రత్యేక హెలికాప్టర్‌ను రంగంలోకి దించినట్లు మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. గల్లంతైన బోటు వివరాలను మయన్మార్, పోర్ట్÷-లబెయిర్, బంగ్లాదేశ్ కోస్ట్‌గార్డ్ అధికారులకు కూడా పంపించామని, సరిహద్దు తీరప్రాంతాల్లోనూ అప్రమత్తంగా ఉండాలని అధికారులను ఆదేశించినట్లు చెప్పారు. కేంద్ర కోస్ట్‌గార్డ్, నేవీ అధికారులతో ప్రభుత్వం నిరంతరం సమన్వయం చేసుకుంటూ ముందుకు వెళ్తోందని తెలిపారు. ఈ నెల 24 తర్వాత కొత్త అధికారి బాధ్యతలు చేపట్టినప్పటికీ గాలింపు చర్యలు ఎలాంటి అంతరాయం లేకుండా కొనసాగుతాయని మంత్రి అచ్చెన్నాయుడు వెల్లడించారు. మత్స్యకారుల కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని, ప్రభుత్వం వారి రక్షణకు అన్ని విధాలుగా కట్టుబడి ఉందని మంత్రి అచ్చెన్నాయుడు భరోసా కల్పించారు.

----

## తెలంగాణ కాంగ్రెస్ పార్టీలో సవతుల పోరు

### సీపీఐ జాతీయ కార్యదర్శి కె. నారాయణ



**హైదరాబాద్,ఆగస్టు 21 ( రిపబ్లిక్ న్యూస్ )**తెలంగాణ కాంగ్రెస్ పార్టీలో సవతుల పోరు నడుస్తోంది అని సీపీఐ జాతీయ కార్యదర్శి కె. నారాయణ అన్నారు. ఇటీవల కాలంగా తెలంగాణ కాంగ్రెస్ నేతల అంతర్గత కలహాల వల్ల రాష్ట్రంలో బీఆర్ఎస్ మళ్లీ పుంజుకుంటుం దన్నారు. రేవంత్ రెడ్డి నిక్కచ్చిగా వ్యవహరిస్తూ, ఏ తప్పూ చేయకుండా ఉంటేనే మంత్రులు, కిందిస్థాయి అధికారుల్లో భయం ఉంటుంది. ఇకనైనా సీఎం రేవంత్ రెడ్డి పాలనపై దృష్టిపెట్టాలని పరోక్షంగా సూచించారు. 22ఏ భూముల నిబంధనను కొందరు దారుణంగా దుర్వినియోగం చేస్తున్నారని ఆరోపించారు. మరోవైపు పాలిటెక్నిక్ విద్యార్థులు ఆందోళన చేస్తున్నా పట్టించుకునే నాథుడే లేడని వాపోయారు. రాష్ట్ర ప్రభుత్వంలో సీపీఐ భాగస్వామి కాదు, ఎన్నికల్లో కేవలం సీట్ల సర్దుబాటు మాత్రమే చేసుకున్నామని పేర్కొన్నారు. తమ సూచనలను కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవడం లేదు అని అసహనం వ్యక్తం చేశారు. ప్రజల్లో కాంగ్రెస్ పాలన పట్ల అసంతృప్తిపెరుగుతుందన్నారు.

## హత్య కేసులో 105 ఏళ్ల వృద్ధుడికి ఊరట

### జీవిత ఖైదును రద్దు చేసిన సుప్రీంకోర్టు




**న్యూఢిల్లీ,ఆగస్టు 21 ( రిపబ్లిక్ న్యూస్ )**హత్యకేసులో జీవిత ఖైదు శిక్ష పడిన 105 ఏళ్ల వృద్ధుడికి సుప్రీంకోర్టులో భారీ ఊరట లభించింది. మిగిలిన శిక్షా కాలాన్ని రద్దు చేస్తూ శుక్రవారం సుప్రీంకోర్టు కీలక తీర్పును వెలువరించింది. ఆ వివరాల్లోకి వెళితే.. పశ్చిమ బెంగాల్‌లోని మల్ద జిల్లాకు చెందిన రసిక్ చంద్ర మొండల్ 1920లో జన్మించారు. 1988లో మర్డర్ కేసులో ఆయన జైలు పాలయ్యారు. 1994లో కోర్టు అతడిని దోషిగా తేల్చి జీవిత ఖైదు విధించింది. తనకు పడ్డ శిక్షను సవాల్ చేస్తూ మొండల్ 2018లో కోల్‌కతా హైకోర్టులో పిటిషన్ వేశారు. హైకోర్టు ఆయన పిటిషన్‌ను కొట్టేసింది. తర్వాత అపెక్స్ కోర్టుకు వెళ్లగా.. అక్కడ కూడా మొండల్‌కు నిరాశే ఎదురైంది. దీంతో మొండల్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. వయసును దృష్టిలో ఉంచుకుని శిక్షా కాలం ముగియటానికంటే ముందే తనను రిలీజ్ చేయాలంటూ ఆయన పిటిషన్ వేశారు. ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన సుప్రీంకోర్టు 2024 నవంబర్ 29వ తేదీన మొండల్‌కు మధ్యంతర బెయిల్ మంజూర్ చేసింది. శుక్రవారం మరోసారి సుప్రీంకోర్టులో మొండల్ పిటిషన్‌పై విచారణ జరిగింది. చీఫ్ జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మాల్య బాగ్చీ, జస్టిస్ వీ మోహనలతో కూడిన త్రిసభ్య ధర్మాసనం పిటిషన్‌పై విచారణ జరిపింది. పిటిషనర్ వయసును దృష్టిలో ఉంచుకుని కేసును ముగిస్తున్నట్లు ధర్మాసనం స్పష్టం చేసింది. మిగిలిన శిక్షాకాలాన్ని కూడా రద్దు చేస్తున్నట్లు ప్రకటించింది. సుప్రీంకోర్టు తీర్పుతో 105 ఏళ్ల వయసులో రసిక్ చంద్ర మొండల్ జీవిత ఖైదు నుంచి విముక్తి పొందారు.

# ప్రియాంక బెటర్ ఛాయిస్

**ఆగస్టు 21 ( రిపబ్లిక్ న్యూస్ )**

పార్లమెంట్ సమావేశాలు ముగిసిన తీరును గమనిస్తే..ప్రతిపక్షాలు సభను స్తంభించడం మినహా చేసిందేమీ లేదు. లోపలా, బయటా ప్రియాంక తీరు ఆశాజనకంగా ఉంది. ఆమె సపందర్భోచితంగా మాట్లాడుతున్నారు.



రాజకీయంగా మోడీని లేదా బిజెపిని ఎదుర్కొనే విషయంలో ఆమె సందర్భోచితంగా మాట్లాడ గలుగు తున్నారు. ఈ లెక్కన కాంగ్రెస్‌కు ఆమె సరైన నేతగా దారి చూపగలరని భావించవచ్చు. పార్మలెంటులో సమస్యలపై ఆమె అవగాహనతో మాట్లాడుతున్నారు. ఎందుకంటే రాహుల్ కేవలం మోడీ లక్ష్యంగా చేస్తున్న విమర్శలు పెద్దగా ఆకట్టుకోలేక పోతున్నాయి. మోడీని నిందించడం తప్ప ఆధారాలను సమర్పించే ప్రయత్నం ఇప్పటి వరకు చేయలేదు. అయినా ఆయనలో మార్పు కనిపించడం లేదు. ఎందుకంటే పార్లమెంటులో కూడా మళ్లీ ఇదే విధంగా తన పాతపాటనే పాడారు. ఓట్ల తొలగింపు ప్రక్రియ సర్‌ను తప్పుపట్టడమే పెద్ద తప్పు. లోక్‌సభలో అంశాలపై జరిగిన చర్చలో..విపక్ష సభ్యులు మాట్లాడిన తీరును పరిశీలిస్తే.. రాహుల్ తన అపరిపక్వతను మరోమారు బయట పెట్టుకున్నారు. అదే సమయంలో కాంగ్రెస్ ఎంపి ప్రియాంకా వాద్రా మాత్రం పరిణతి చెందిన రాజకీయ నేతగా రాణించారు. వందేమాతరంపై చర్చలో ప్రియాంక ఓ రకంగా మోడీని అడ్డుకుని తీరారనే చెప్పాలి. గత సమావేశాల్లో వందేమాతరం ప్రస్తావన ద్వారా నెహ్రూను ఎండగట్టాలన్న తీరును కూడా తప్పు పట్టారు. ఒకవేళ నెహ్రూ గురించి అయితే ఓ రోజంతా చర్చిద్దామని, తిరిగి మళ్లీ నెహ్రూ జోలికి వెళ్లవద్దని అన్నారు. అయితే ఆమె మాట్లాడిన తీరు పరిణతి చెందిన రాజకీయ నేతగా కనిపించారు. సమస్యలను లోతుగా ఎత్తిచూపి మాట్లాడే సత్తా ఉన్న నేతగా కనిపించారు. రాహుల్‌తో పోలిస్తే ఆమె చాలా మెరుగైన నాయకత్వ లక్షణాలను కనబర్చారు. రాజ్యాంగ వ్యవస్థను పనిచేయకుండా అడ్డుకున్నట్లేనని గురించండ లేదు. డీ లిమిటేషన్‌పై మళ్లీ పార్లమెంట్ పెడితే ప్రియాంకను ముందు పటెట్టం మంచిది. ప్రజలను ఆకట్టుకునేలా ప్రసంగం చేయగలదు. అలాగే తప్పులను ఎత్తిచూపే విధం ఆకట్టుకుంది. కేవలం ఆర్ఎస్ఎస్‌ను దుమ్మెత్తి పోయడం ద్వారా మైనార్టీ ఓటు బ్యాంక్‌ను పదిల పర్చుకునే ఎత్తుగడ ప్రదర్శించారు. ఎన్నికల సంస్కరణలపై లోక్‌సభలో ప్రత్యేక చర్చ జరగాలి. సంస్థాగత వ్యవస్థ మొత్తాన్ని ఆరెస్సెస్ టోకుగా గుప్పిట పట్టిందని చెప్పడం ద్వారా వ్యవస్థను తప్పు పట్టారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్నా ఎన్నికల సంఘం ఇదే చేసేది. భారత ప్రజాస్వామ్యానికి భంగం కలిగేలా ఎన్నికల సంఘాన్ని భాజపా వాడుకుంటోందని ఆరోపించడం ద్వారా ప్రజలల్లో తనకు ఇమేజ్ లేదని చెప్పుకున్నారు. నేతలు నిష్పాక్షికంగా ఉన్నప్పుడే ఎన్నికల సంస్కరణలు సాధ్యమవుతాయని గుర్తించాలి. కాంగ్రెస దేశంలో దశాబ్దాల పాటు పాలన చేసింది. ఎన్నికలవ్యవస్థపై దాడిచేసే బదులు నిర్మాణాత్మక విమర్శలు,సూచనలు చేసివుంటే రాహుల్ ప్రతిభ ఇనుమడించేది. అందుకే ప్రియాంకతో పోలిస్తే రాహుల్‌కు విషయ పరిజ్ఞానం తక్కువని తేలిపోయింది. మొత్తం ఎన్నికల తీరునే తప్పు పట్టారు. సర్ ప్రక్రియను కూడా తప్పు పట్టడం రాజ్యాంగ వ్యవస్థల పనితీరును ప్రశ్నించడం తప్ప మరోటి కాదు. రాహుల్ పరిణతి రాజకీయాలు అవలంబించాలి. రాహుల్‌గాంధీ ఎంతకూ ఓట్ చోరీ, నిరుద్యోగిత అంశాలకే పరిమితమయ్యారు. అంతే తప్ప సమస్యలు లేదా ప్రజలు నిరంతరం ఎదుర్కొం టున్న ప్రధాన విషయాలను ప్రస్తావించడంలో రాహుల్ విఫలం అయ్యారు. పార్లమెంటులో అనేక సమస్యలను ప్రస్తావించి చర్చించడంలో విపక్షనేతగా విఫలం అయ్యారు. విపక్షాల పట్ల ప్రజల్లో ఒక ప్రగాఢ ఆకాంక్షను నెలకొల్పడంలోనూ ప్రతిపక్ష రాజకీయ పార్టీలు విఫలమయ్యాయి. ప్రజలు ఏం సమస్యలు ఎదుర్కొంటున్నారో..పార్లమెంట్ వేదికగా వాటికి ఎలాంటి పరిష్కారం చూపాలో అన్నది విపక్ష పార్టీల బాధ్యత. కేవలం ఓట్ చోరీ నినాదాలతో ముందుకు నడవలేరు. పార్లమెంటు లో ఆయా అంశాలపై చర్చ జరక్క పోవడానికి కారణం ఇదే. అందుకు విపక్ష పార్టీలదే బాధ్యత. కాంగ్రెస్‌కు సంబంధించినంత వరకు ప్రియాంకను విపక్ష నేతగా చేస్తే మంచిది. ఆమెను మాట్లాడేందుకు అవకాశం ఇవ్వాలి. అప్పుడు ఆమె రాటుదేలుతుందనడంలో ఎలాంటి అనుమానాలు అక్కర్లేదు. డీ లిమిటేషన్, మహిళా రిజర్వేషన్ల బిల్లులో ఆమెను ముందు నిలబెడితే మంచిది.

# వరలక్ష్మీదేవిగా అభయమిచ్చిన కనకదుర్గమ్మ

### ఇంద్రకీలాద్రికి పోటెత్తిన భక్తులు

### పలు ఆలయాల్లో శ్రావణ సందడి

**విజయవాడ,ఆగస్టు 21 ( రిపబ్లిక్ న్యూస్ ):** శ్రావణ శుక్రవారం వరలక్ష్మి వ్రతం సందర్భంగా ఇంద్రకీలాద్రిపై వెలసిన విజయవాడ కనకదుర్గమ్మ ఆలయానికి భక్తులు పోటెత్తారు. వరలక్ష్మి దేవిగా దుర్గమ్మ దర్శనమిచ్చారు. అమ్మవారికి దర్శించుకునేందుకు పెద్ద సంఖ్యలో భక్తులు తరలివస్తున్నారు. దీంతో భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని అంతరాలయ దర్శనాన్ని ఆలయ అధికారులు రద్దు చేశారు. జై దుర్గా జై జై దుర్గా నామస్మరణతో ఇంద్రకీలాద్రి మారుమోగుతోంది. వరలక్ష్మి వ్రతం సందర్భంగా దుర్గమ్మ ఆలయంతోపాటు

రాష్ట్రంలో పలు ఆలయాలు భక్తులతో కిటకిటలాడుతున్నాయి. తెల్లవారుజాము నుంచే భక్తులు అమ్మవారి ఆలయాలకు చేరుకుని ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. అలాగే కొన్ని ఆలయాల్లో సామూహిక వరలక్ష్మి వ్రతాలు నిర్వహించారు. ద్వారకాతిరుమల



కుంకుళ్లమ్మ ఆలయంలో శ్రావణ శుక్రవారం పూజలు నిర్వహించారు. శాకంబరీ దేవి అలంకరణలో కుంకుళ్లమ్మ అమ్మవారు.. భక్తులకు దర్శనమిస్తున్నారు. శ్రావణ శుక్రవారం సందర్భంగా ఆలయంలో ప్రత్యేకంగా చండీ హోమం నిర్వహించారు. భక్తులు.. అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలను స్వీకరిస్తున్నారు. భీమవరం మావుళ్లమ్మకు నాలుగు లక్షల గాజులతో అలంకరించారు.శ్రావణ శుక్రవారం, వరలక్ష్మి వ్రతం సందర్భంగా అమ్మవారిని ఆలయ అర్చకులు, అధికారులు ప్రత్యేక అలంకరణ చేశారు. ఇందుకోసం భక్తులు నాలుగు లక్షల గాజులను సమర్పించారు. నెల్లూరు జిల్లాలో శ్రావణ శుక్రవార పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మహిళా భక్తులతో ఆలయాలు కిటకిటలాడుతున్నాయి. శ్రావణ శుక్రవారం సందర్భంగా ఆలయాల్లో ప్రత్యేక పూజలు, విశేషార్చనలు, సామూహిక వరలక్ష్మి వ్రతాలు నిర్వహించారు. తిరుపతి తాతయ్యగుంట గంగమ్మ గుడిలో సామూహిక వరలక్ష్మి వ్రతం నిర్వహించగా.. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అమ్మవారిని గాజులు, వజ్రకిరీటంతో ప్రత్యేకంగా అలంకరించారు. అటు తిరుచానూరు పద్మావతి అమ్మవారి ఆలయ ఆస్థాన మండపంలో వరలక్ష్మి వ్రతం వైభవంగా నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

విశాఖపట్నం: శ్రావణమాసం రెండో శుక్రవారం సందర్భంగా అమ్మవారి ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సామూహిక వరలక్ష్మి వ్రతాలు జరిపారు. శ్రీకనకమహాలక్ష్మి, శ్రీ కన్యకాపరమేశ్వరి ఆలయాలకు అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చారు.

# మెనూలో ఒకటి.. పేషెంట్లకు అందేది మరొకటి

### జోగిపేట ప్రభుత్వ ఆసుపత్రిలో భోజనంపై రోగుల ఆవేదన

### భోజన కాంట్రాక్టర్ పనితీరుపై అధికారులు తనిఖీ చేయాలి పేషెంట్ల బంధువులు






**ఆందోల్ పతినిధి ఆగస్టు 21 ( రిపబ్లిక్ న్యూస్ )**

ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు అందించాల్సిన భోజనం మెనూ ప్రకారం అందడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన జనరల్ డైట్ మెనూ బోర్డులో సూచించిన ఆహారానికి, వాస్తవంగా పేషెంట్లకు అందుతున్న భోజనానికి తేడా ఉందని రోగులు, వారి బంధువులు ఆరోపిస్తున్నారు. పేషెంట్లకు ప్రతిరోజూ దాదాపుగా పాలు, బ్రెడ్ లేదా ఉప్మా, మధ్యాహ్నం అన్నం, పప్పు, చారు, వంకాయటమాట కూర, గుడ్డు, అరటిపండు, రాత్రి అన్నం, పప్పు, చారు, క్యాబేజీటమాట కూర మాత్రమే అందిస్తున్నారని చెబుతున్నారు.

ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన డైట్ మెనూ ప్రకారం రోగులకు నాణ్యమైన, వైద్యుల సూచనలకు అనుగుణమైన ఆహారం అందించాల్సి ఉండగా, కాంట్రాక్టర్ ఇష్టారాజ్యంగా మెనూను అమలు చేస్తున్నారనే ఆరోపణలపై అధికారులు స్పందించి తనిఖీ చేయాలని రోగులు, వారి బంధువులు కోరుతున్నారు.మెనూ బోర్డులో ఉన్న ఆహారం పూర్తిగా అమలవుతుందా? కాంట్రాక్టర్‌కు నిబంధనల ప్రకారం బిల్లులు చెల్లిస్తున్నారా? అనే విషయాలపై అధికారులు స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉంది.




printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic144@gmail.com